

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

మారుమూల నిమ్మాడ నుంచి తన ప్రయాణం ప్రారంభించి రాష్ట్ర, జాతీయ రాజకీయాలలో తనదైన ముద్రవేసిన కేంద్ర మాజీమంత్రి కీర్తిశేషులు కింజరాపు ఎర్రన్నాయుడు గారి జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# రాష్ట్రాభివృద్ధి కోసం 'కన్నా' స్ఫూర్తితో కలసిరండి

- చంద్రబాబు పిలుపు

- విబేధించినా.. వ్యక్తిగత విమర్శ చేయలేదు
- ఉమ్మడిరాష్ట్ర అభివృద్ధిలో కన్నా పాత్రా వుంది
- పవన్ కళ్యాణ్‌ను సైతం ఇబ్బందులు పెడుతున్నారు
- జగన్‌ను నమ్మితే జైలుకే

రాష్ట్ర అభివృద్ధి కోసమే కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిని కాదని, ప్రతిపక్షంలో వున్న టిడిపిలో కన్నా చేరారు. రాష్ట్రాభివృద్ధి కోసం కలసి వచ్చిన కన్నాకు స్వాగతం. కన్నా స్ఫూర్తితో ప్రతిఒక్కరూ కలసి రావాలి అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుడు, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ గురువారం దాదాపు మూడువేలమంది అనుచరులతో కలసి తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ కండువా కప్పి చంద్రబాబు, కన్నాను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్దసంఖ్యలో వచ్చిన కార్యకర్తలనుద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ కన్నా లక్ష్మీనారాయణ



సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ప్రజలకు అత్యంత దగ్గరగా వుండటంతో పాటు రాజకీయాల్లో హుందాతనంతో వ్యవహరిస్తుంటారన్నారు. రాజకీయంగా కన్నా తో విబేధించినప్పటికి, వ్యక్తిగతంగా ఎప్పుడూ విమర్శించుకోలేదన్నారు. ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధిలో కన్నా పాత్ర ఎంతో వున్నదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 17మంది సిఎంలు పనిచేశారని, తాను సైతం సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా 15లో

## రాక్షసుడైన జగన్‌ను గద్దెదింపాలి

- కన్నా పిలుపు

రాష్ట్రంలో రాక్షసపాలన సాగిస్తున్న జగన్‌ను గద్దెదించాలని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుడైన కన్నా లక్ష్మీనారాయణ గురువారం చంద్రబాబు సమక్షంలో తన మద్ధతుదారులతో కలసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ రాష్ట్రభవిష్యత్ కోసమే తాను తెలుగుదేశం పార్టీలో చేరినట్టు చెప్పారు. ఆదినుంచి తాను చంద్రబాబుకు వ్యతిరేకంగా పనిచేసినప్పటికి, రాష్ట్ర అభివృద్ధి క్రమంలో టిడిపిలో చేరినట్టు వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచి జగన్ రాష్ట్రాన్ని వ్యాపారకేంద్రంగా మార్చుకున్నారని చెప్పారు. సంక్షేమం అంటే చాక్లెట్ ఇచ్చి, నక్లెస్ ఎత్తుకెళ్లటం కాదు. జగన్ ఏమన్నా భారతీ సిమెంట్ డబ్బులు తెచ్చి ఇస్తున్నాడా అని ప్రశ్నించారు. 15లో

# బీసీ సంక్షేమంపై చర్చకు సిద్ధమా?

- వైసీపీకి నారా లోకేష్ సవాల్



బీసీ సంక్షేమంపై ఎవరెంత ఖర్చు చేసింది చర్చించేందుకు నేను సిద్ధం. మీరు సిద్ధమేనా? అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అధికార పార్టీ నాయకులకు సవాల్ చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట లో యాదవ సామాజికవర్గం ప్రతినిధులతో లోకేష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ యాదవులలో పేదరికం ఎక్కువగా వున్నదని. టిడిపి అధికారంలోకి రాగానే వారిని అన్నివిధాలుగా ఆదుకుంటామని చెప్పారు. యాదవులను

**యాదవ సామాజికవర్గ ప్రతినిధులతో భేటీ**

**యాదవులకు దామాషా ప్రకారం నిధుల కేటాయింపు**

**గొర్రెలకాపరులకు భీమా సౌకర్యం**

**నైపుణ్యాభివృద్ధి శిక్షణతో ఉపాధి అవకాశం**

**నామినేటెడ్ పోస్టులలో బీసీలకు ప్రాధాన్యత**

పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దగలమని హామీ ఇచ్చారు. టిడిపి హయాంలో యాదవ సామాజిక వర్గం సంక్షేమం కోయమ్ రూ.278 కోట్లు ఖర్చుచేస్తే, వైసీపీ హయాంలో ఒక్కరూపాయి ఖర్చు చేయకుండా, అమ్మఒడిని యాదవుల ఖాతాలో చూపుతున్నారని చెప్పారు. పాలిచ్చే ఆవును వద్దనుకొని, ప్రజలు తన్నే దున్నపోతును తెచ్చుకున్నారన్నారన్నారు. జగన్ పాలనలో కార్పోరేషన్ ఛైర్మన్‌లు డమ్మీలుగా వున్నారని, కనీసం కూర్చునేందుకు కుర్చీ కూడా లేదని చెప్పారు. ఇండస్ట్రియల్ క్లస్టర్ లలో బీసీలకు రిజర్వేషన్ లు ఇచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. వేయి కోట్ల రూపాయలతో టిడిపి హయాంలో కొనుగోలు చేసిన 11లో

# గవర్నర్‌తో చంద్రబాబు భేటీ

రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ 24వ తేదీన ప్రమాణస్వీకారం చేయనున్నారు. చంద్రబాబు వెంట గవర్నర్ ను కలిసిన వారిలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర, నక్కా ఆనందబాబు తదితరులున్నారు.

## నేడు గన్నవరంకు చంద్రబాబు

వైసిపి మూకల దాడిలో ధ్వంసమైన గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యలయాన్ని చంద్రబాబు శుక్రవారం సందర్శించనున్నారు. అనంతరం టిడిపి నేత దొంతు చిన్నా కుటుంబాన్ని చంద్రబాబు పరామర్శిస్తారు.




ముప్పై ఏళ్ళు మీరే ఉండాలి సార్! మీరే ఉండాలి!!

# టిడిపిలో కన్నా చేరిక కోలాహలం

**గుంటూరు నుంచి టిడిపి కార్యాలయం వరకు భారీ ర్యాలీ**

**దారిపొడవునా భారీ ఫ్లెక్సీల ఏర్పాటు**

**కన్నా తోపాటు 54 మంది ముఖ్య నాయకులు చేరిక**

**అందర్నీ సాదరంగా ఆహ్వానించి చంద్రబాబు**

రాష్ట్రంలోని సీనియర్ నాయకులలో ఒకరైన మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలుగుదేశం పార్టీలో చేరటం సంచలనం కల్గించింది. కన్నా తో పాటు బిజేపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తాళ్ళ వెంకటేష్ యాదవ్, దివంగత ఎస్ ఏం లాల్ జాన్ బాషా సోదరుడు, బిజేపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ ఎం



నిజాముద్దీన్, అడపా నాగేంద్రం తదితరులతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన 54 మంది ముఖ్య నాయకులు టిడిపి లో చేరారు. ఈసందర్భంగా వారంతా 15లో

చైతన్యరథం

# తిరుపతి నియోజకవర్గంలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్ర!

**యువనేతకు అపూర్వస్వాగతం పలికిన తిరుపతివాసులు**

**అడుగడుగునా మేళతాళాలు, బాణాసంచా మోతలతో నీరాజనం**







అరాచకపాలనపై పోరుసాగిస్తూ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సుదీర్ఘంగా కొనసాగి 25వరోజు గురువారం సాయంత్రం తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రవేశించింది. ఉదయం పాదయాత్రకు బయలుదేరే ముందు టిడిపికి చెందిన కేంద్ర మాజీమంత్రి, బిసి నేత కింజరాపు యర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి యువనేత నివాళులర్పించచారు. తిరుపతి శివార్లలో యువనేతకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలనుంచి అపూర్వస్వాగతం లభించింది. అడుగడుగునా మేళతాళాలు, డప్పుల చప్పుళ్లు, బాణాసందా మోతలతో యువతీయువకులు



కేరింతలు కొడుతూ యువనేతకు నీరాజనాలు పలికారు. 25వరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం జీపాలెం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. పోలీసులు యథావిధిగా యువనేత పాదయాత్రను అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నించారు. నీలిసానిపేటలో లోకేశ్ మాట్లాడుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. లోకేశ్ నిల్చున్న స్టూల్?ను పోలీసులు లాక్కెళ్లారు. పోలీసుల తీరుపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. తన పాదయాత్రను అడ్డుకోవాలని ఏ నిబంధనలు చెబుతున్నాయంటూ స్థానిక ఎస్ఐ ని



నిలదీశారు. గాజులమాండ్యంలో టిడిపి ఫ్లెక్సీలు, తోరణాలు కొందరు రెవిన్యూ అధికారులు తొలగిస్తుండగా టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఎన్నికల కోడ్ సాకుతో బ్యానర్లను తొలగించడంపై పార్టీ కేడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. తాము కేవలం యువగళం జెండాలు, ఫ్లెక్సీలను మాత్రమే పెడుతున్నామని, ఎక్కడా కనీసం పార్టీ జెండాలను కూడా ప్రదర్శించపోయినా తొలగించడం అక్రమమని కార్యకర్తలు పేర్కొన్నారు.పాదయాత్ర నల్లపాల్యం మీదుగా నీలిసానిపేటకు చేరుకున్న సమయంలో లోకేష్ కు గ్రామస్తులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. హారతులిచ్చి, దిష్టితీస్తూ అభిమానం చాటుకున్నారు. వృద్ధులను, విద్యార్థులను లోకేష్



ఆప్యాయంగా పలకరించారు. గాజులమండ్యంలోనూ బాణసంచా పేల్చి కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. పాదయాత్ర దారిలో ఎపి స్టూడెంట్స్ జెఎసి నాయకుడు హేమాద్రి యాదవ్ నేతృత్వంలో విద్యార్థులు లోకేష్ ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. రేణిగుంటలో తాను ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ మంత్రిగా పనిచేసే సమయంలో తెచ్చిన జోహో సాఫ్ట్ వేర్ కంపెనీని లోకేష్ సందర్శించి అక్కడ ఉద్యోగులతో సెల్ఫీ దిగారు. లోకేష్ ను కలిసిన ఆనందంతో



అక్కడి యువతీయువకుల ఆనందంతో పొంగిపోయారు. ఈ కంపెనీలో 100మంది ఐటి ఉద్యోగులు పనిచేస్తున్నారు. రేణిగుంట వై.కన్వెన్షన్ హాలులో యాదవ సామాజికవర్గీయులతో లోకేష్ సమావేశమై వారి సాదకబాధలు తెలుసుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి పాదయాత్ర తిరుపతి నియోజకవర్గంలో ప్రవేశించినపుడు కనీవినీ ఎరుగని రీతిలో స్వాగతం లభించింది.

**యువనేత ఎదుట వ్యక్తమైన అభిప్రాయాలు:**

**పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వాలి**

**-హేమాద్రియాదవ్, ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, తిరుపతి**

టీడీపీ ప్రభుత్వంలో ప్రైవేట్ సంస్థల్లో పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ వచ్చేది. కానీ ఈ ప్రభుత్వం వచ్చి రద్దు చేసింది. ఫీజ్ బకాయిలు ఉండటం వల్ల వేలాది మంది పేద విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీల్లో నిలిచిపోయాయి. దీంతో ఏదైనా ప్రైవేట్ ఉద్యోగాలకు కూడా వెళ్లలేకపోతున్నారు. జగన్ సీఎం అయ్యాక ఎయిడెడ్ విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేసి విద్యార్థుల పొట్ట కొట్టారు. ఇవన్నీ మళ్లీ అమలు చేయాలని నారా లోకేష్ కు విన్నవించాము. యువగళం పాదయాత్రకు మా జేఏసీ తరపున సంఘీభావం తెలుపుతున్నాం.

**ఎమ్మెల్యే పర్సంటేజ్ అడగడంతో బ్రిడ్జి పనులు నిలిచిపోయాయి**

**- చెన్నంపల్లి గ్రామస్తులు, ఏర్పేడు మండలం, శ్రీకాళహస్తి నియోజకవర్గం**

చెన్నంపల్లి గ్రామంలోకి వెళ్లాలంటే స్వర్ణముఖి ఏరు దాటుకుని వెళ్లాలి. బ్రిడ్జి నిర్మాణానికి రూ.6 కోట్ల



నిధులను టీడీపీ ప్రభుత్వం మంజూరం చేసింది. అంతలోనే ఆ ప్రభుత్వం పోయి వైసీపీ ప్రభుత్వం వచ్చింది. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కాంట్రాక్టులో పర్సంటేజ్ ఇవ్వాలని అడిగారు. దీంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదు. వర్షం వచ్చి ఏరు పారిందంటే మా గ్రామంతో పాటు పెనుగడ్డం గ్రామస్తులు కూడా ఇబ్బంది పడాల్సి వస్తోంది. చెన్నంపల్లి పంచాయతీ కింద ఉన్న నాలుగు గ్రామాలకు కూడా రాకపోకలు ఉండవు. మా సమస్యను లోకేష్ తో చెప్పుకున్నాం. ప్రభుత్వం రాగానే బ్రిడ్జి నిర్మిస్తామని చెప్పారు.



చైతన్యరథం

# నేనంటే ప్యాలెస్ పిల్లికి భయం

- నారా లోకేష్ ఎద్దేవా



" నేను మాట్లాడితే ప్రజలు ప్రభుత్వం తిరగబడతారు అనే భయం ప్యాలెస్ పిల్లిని వెంటాడుతోంది. అందుకే ఒక చిన్న గ్రామంలో మాట్లాడినా ప్యాలెస్ పిల్లి వణికిపోతుంది. అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం నీలసానిపేట, గాజులమాండ్యం గ్రామాలలో ప్రజలనుద్దేశించి మైకులేకుండానే లోకేష్ మాట్లాడారు. ప్రభుత్వం తనను ఎంత అడ్డుకుంటే తాను అంత ఎక్కువగా మాట్లాడుతానని లోకేష్ వెల్లడించారు. చంద్రబాబు హయాంలో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి కంపెనీలు వస్తే, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో వీధికి ఒక జె బ్రాండ్ లిక్కర్ షాపులు వచ్చాయన్నారు. రైతులు, యువత,మహిళలు, ఉద్యోగులు పలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చంద్రబాబు సిఎం గా వున్నప్పుడు వైఎస్, శర్మిలా, జగన్ లు పాదయాత్రలు జరిపినా ఏనాడూ అడ్డుకోలేదన్నారు. జగన్ ఊరూరా తిరిగి ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రానే మరచిపోయాడని, వాటిని ప్రజలకు గుర్తు చేస్తూ, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగడతానని తెలిపారు.

**అడుగడుగునా పోలీసుల అడ్డగింత**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు పోలీసులు అడుగడుగునా ఆటంకం కలిగిస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం నీలిసానిపేట లో గురువారం లోకేష్ ప్రసంగాన్ని పోలీసులు అడ్డుకున్నారు. లోకేష్ నిలబడి మాట్లాడినా స్టూల్ ను పోలీసులు సీజ్ చేశారు. గాజులమాండ్యం గ్రామంలోనూ అదేవిధమైన పరిస్థితి ఎదురైంది. జీవో నంబరు 1 ప్రకారం మాట్లాడేందుకు వీల్లేదని స్పష్టం చేశారు. ఆయా సంఘటనలపట్ల లోకేష్ పోలీసులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేను మైక్ లో మాట్లాడటం లేదు. ప్రజలతో మాట్లాడే హక్కు నాకు రాజ్యాంగం ద్వారా వచ్చింది. నాహక్కులు హరించే అధికారం మీకు లేదంటూ పోలీసులను ఉద్దేశించి లోకేష్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# బీసీ సంక్షేమంపై చర్చకు సిద్ధమా?

(మొదటిపేజి తరువాయి)

పనిముట్లను పంపిణీ చేయకుండా ఆదరణ పథకాన్ని నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లను జగన్ అధికారంలోకి వచ్చాక, 24 శాతంకు తగ్గించారని చెప్పారు. దీనివల్ల 16,500 మంది బీసీలకు పదవులు లభించే అవకాశం పోయిందన్నారు. టిడిపి బీసీలకు పుట్టినిల్లు అయితే, వైసీపీ వారి వెన్నువిరిచిందని చెప్పారు. టిడిపి బీసీ సబ్ ప్లాన్ తీసుకువస్తే, వైసీపీ దానిని పక్కదారి పట్టించిందన్నారు.

జగన్ పాలనలో బీసీలపై దాడులు, కేసులు, హత్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. జగన్ ఇచ్చే పదిరూపాయల మీద బొమ్మ వుంటుంది కానీ, పన్నులు పెంచి దొబ్బే వంద రూపాయల మీద జగన్ బొమ్మ వుండదని లోకేష్ ఎద్దేవా చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే గొర్రెలు, మేకల కొనుగోలుకు సహాయం చేస్తామన్నారు. గొర్రెల కాపరులకు జీవిత భీమా కల్పిస్తామని చెప్పారు. యాదవ భవన నిర్మాణాలకోసం సహాయం చేస్తామన్నారు.

నైపుణ్య అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి యాదవ సామాజికవర్గం యువకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. నామినేటెడ్ పోస్టులలో అధిక ప్రాధాన్యత బీసీలకే ఇస్తామని చెప్పారు. దామాషా ప్రకారం యాదవులకు రావలసిన నిధులు కేటాయిస్తామని, వారిని రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగం అమలుకావటం లేదని, రాజారెడ్డి రాజ్యాంగమే అమలవుతుందని అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రవర్తిస్తున్నా అధికారులపై జుడీషియల్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని లోకేష్ వెల్లడించారు.




తెలుగుదేశంపార్టీలో చేరిన అనంతరం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుతో సమావేశమైన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ. ఈ సమావేశంలో కొనకళ్ల నారాయణరావు, యనమల రామకృష్ణుడు, నక్కా ఆనందబాబు, కొల్లు రవీంద్ర, చిన్నరాజప్ప, కోవెలమూడి నాని తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com







శాసనమండలి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఎం భరత్, ఇతర టిడిపి నాయకులు

చైతన్యరథం
https://www.telugudesam.org/



గుండాలు దాడి చేస్తుంటే పోలీసులు స్పందించరా? జగన్‌పై డిజిపి అమితమైన ప్రేమాభిమానులు ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి, వైసీపీ కండువా కప్పుకుంటే మంచిది.

– అయ్యన్నపాత్రుడు,టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు

# మహోన్నత వ్యక్తి ఎర్రన్నాయుడు



తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ స్థాయిలో చాటిన నాయకుడు, మహోన్నత వ్యక్తి ఎర్రన్నాయుడు అని ఎప్పుడు ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు కొనియాడారు. 2024 ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా పనిచేస్తామని అచ్చెన్న పేర్కొన్నారు. తెలుగువాడి సత్తా ఐక్యరాజ్య సమితి వరకు తీసుకువెళ్లిన గొప్ప నాయకుడు ఎర్రన్నాయుడు అని శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు 66వ జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామంలో గల ఎర్రన్న ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు తొలుత ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేశారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన ఎర్రన్నాయుడు అంచెలంచెలుగా ఎదిగారని, ప్రజల కోసం సేవ చేశారని అన్నారు. ఎర్రన్నాయుడు మనకు భౌతికంగా దూరమైనా ప్రజల మనస్సులకు దగ్గరగా ఉంటారని పేర్కొన్నారు. తన జీవిత కాలం మొత్తం పేదల కోసం పని చేశారని అన్నారు. ఎర్రన్నాయుడు ఆశయ సాధన కోసం తామంతా కృషి చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకు రావడమే తమ లక్ష్యమని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలాస మాజీ శాసనసభ్యులు గౌతు శ్యామసుందరశివాజీ, నరసన్నపేట మాజీ శాసనసభ్యులు బగ్గు లక్ష్మణరావు, నరసన్నపేట మాజీ శాసన సభ్యులు బగ్గు రమణ మూర్తి, పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకట రమణ, శ్రీకాకుళం మాజీశాసనసభ్యురాలు గుండ లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# వేపాడ చిరంజీవిని గెలిపించుకుందాం



విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్.వేపాడ చిరంజీవి రావు పరిచయ కార్యక్రమం జరిగినది. ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం క్లస్టర్లు, రాష్ట్ర ,జిల్లా నాయకులు, యూనిట్ ఇన్చార్జెస్, సెక్షన్ ఇన్చార్జులు, అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరత్ , అబ్జర్వర్ రంగనాయకులు, కార్పొరేటర్స్ శరగడం రాజశేఖర్ , బొమ్మిడి రమణ, దాడి వెంకట రమేష్ , గల్లాచిన్నా పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిరావు విజయం కోసం ప్రచారంలో లలిత కుమారి



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు విజయం కోసం శృంగవరపుకోట టిడిపి నియోజకవర్గము ఇంఛార్జ్, మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి ప్రచారంలో పాల్గొన్నారు. ఆమె నియోజకవర్గములోని శృంగవరపుకోట మండలములోని శృంగవరపుకోట టౌన్, వినాయకపల్లి, తిమిడి, ఆలుగుబల్లి, గోపాలపల్లి, ఎస్.కోట తలారి, సీతా రాంపురం, తెన్న బొడ్డవర, కృష్ణాపురం గ్రామాలలో నిరుద్యోగ పట్టభద్రులు యువతీయువకులను కలిసి ప్రచా రం చేస్తూ, ఇంఛార్జులతో పాటు కరపత్రాలను పంచుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ ప్రచారంలో భాగముగా స్థానికంగా ఉన్న ప్రభావశీల సంస్థలు, వ్యక్తులతో మాట్లా డడం, మండల స్థాయి నాయకులను కియాశీలంగా పని చేయాలని పార్టీ ముఖ్య నాయకులకు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంఛార్జ్ లు, యూనిట్ ఇంఛార్జ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్ లు, ఇతర ముఖ్య పదవుల్లో ఉన్నవారంతా క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రతి పట్టభద్రుల ఓటర్ ని కలసి పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా సమిష్టి కృషి చేయాలని సూచించారు.

## ఎర్రన్నాయుడు సేవలు చిరస్మరణీయం : మాజీ మంత్రి కోండ్రు



కేంద్ర మాజీ మంత్రి టీడీపి సీనియర్ నేత దివంగత ఎర్రన్నాయుడు జయంతి సందర్భం గా రాజాం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఎర్రంనాయుడు చిత్రపటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు.దివంగత ఎర్రన్నాయుడు 66 వ జయంతి పురస్కరించుకొని ఆయన ప్రజలకు చేసిన సేవలని గుర్తు చేసుకున్నారు. స్వార్ధం లేని సేవలతో ఎనలేని కృషితో ఎర్రన్నాయుడు చేసిన సేవ అమోఘం అని ఆయన అమితమైన ప్రజా ఆదరణ,ప్రజా అభిమానంని సంపాదించుకుని మూడు దశాబ్ధాల పాటు రాజకీయ జీవితంలో ఎన్నడు కూడా చిన్నపాటి మచ్చ పడని రాజకీయ చరిత్ర ఆయనకే సొంతం అని గర్వం గా చెప్పుకో దగ్గ విషయం అని కోండ్రు మురళీమోహన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాకిరణం ఎర్రన్నాయుడు



విశాఖ జిల్లా టిడిపి కార్యాలయంలో మహానేత, సిక్కోలు సింహం, పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాకిరణం మాజీ కేంద్ర మంత్రి కీర్తి శేషులు కింజరాపు ఎర్రం నాయుడుని ఆయన జయంతినాడు స్మరించుకుంటూ విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసరావు ఆ మహానేత చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లోశాసన మండలి సభ్యులు దువ్వవరపు రామారావు, ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగాఢ నాగేశ్వరరావు, విల్లురి చక్రవర్తి , వాలిశెట్టి తాతాజీ, తమ్మిన విజయ్ కుమార్, ఏపీఎం సత్యనారాయణ, నడిగట్ల శంకర్రావు, నాగోతి శివాజీ ,అనసూయి, మధు,కృష్ణ పీవీ వసంతరావు, పెద్దాడ పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



టిడిపికి వస్తున్న ప్రజాదరణను చూసి వైసీపీకి వెన్నులో వణుకు పుడుతుంది. ఉన్మాదుల్లా మారి టిడిపి కార్యాలయాలపై, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు. విధ్వంసాన్ని సృష్టించడం అత్యంత దారుణం.

– గొల్లపల్లి సూర్యారావు, మాజీమంత్రి

# జగన్ కుట్రల్ని విద్యావంతులు తిప్పికొట్టాలి : భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి



ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే గెలవలేమని వైసీపీ కుట్ర రాజకీయాలకు తెరతీసింది. జగన్ కుట్రల్ని విద్యావంతులు తిప్పికొట్టాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ రోజునే పోలీసు నియామకాలకు దేహధారుడ్య పరీక్షలు నిర్వహించటం వైసీపీ కుట్రలో భాగమే. మార్చి 13 న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల సంఘం ముందుగానే ప్రకటించింది. కానీ నిరుద్యోగ పట్టభద్రులు ఓటింగ్లోన పాల్గొనకూడదన్న కుట్రతో అదేరోజు పోలీసు అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. జగన్ ఎన్నికలకు ముందు యువతకు అనేక హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక మోసం చేశారు. 2.30 లక్షల భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్న జగన్ మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయి. జగన్ చేసిన మోసంపై నిరుద్యోగుల కడుపు మంటతో ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీని ఓడిస్తారని గ్రహించి జగన్ ఇటువంటి కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారు. అందుకే నిరుద్యోగుల్ని ఎన్నికకు దూరంగా ఉంచాలని పోలింగ్ రోజే దేహదారుడ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ కుట్రలను విద్యావంతులు తిప్పికొట్టాలి. దీనిపై ఈసీ జోక్యం చేసుకుని మరో రోజు దేహదారుడ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి మద్దతుగా మాజీ మంత్రి పరిటాల సునీత ప్రచారం



రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం కేంద్రము నందు ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి శ్రీమతి పరిటాల సునీతమ్మ, రాష్ట్ర అధికారప్రతినిధి పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, మాజీ కన్వీనర్లు పాలమాసి సూర్యనారాయణ.పిల్లల వేణుగోపాల్.రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, భూమే వెంకటనారాయణ.పార్లమెంట్ నాయకులు శశాంక్ చౌదరి మహిళా నాయకులు పెద్ద లక్ష్మమ్మ.తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

## దళితులపై తప్పుడు కేసులు పెడుతున్న వైసిపి: మాజీమంత్రి పరసారత్నం



జగన్ రెడ్డికి దళితులంటే చులకనభావం. వైసీపీప్రభుత్వం దళితులపై పెట్టిన తప్పుడుకేసులు మరే రాష్ట్రంలో. ఏ ప్రభుత్వం పెట్టలేదని మాజీమంత్రి పరసారత్నం అన్నారు. శ్రీకాళహస్తిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి ముఖ్యంగా యువత, మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, కార్మికులు, కర్షకులు వారి బాధలు లోకేష్‌తో చెప్పుకుంటున్నారన్నారు. జగన్ దుష్టపాలనకు చరమగీతం పాడాలని యువనేతకు మొరపెట్టుకుంటున్నారు. ప్రజలకష్టాలు, నష్టాలు, బాధలు అన్నీ తెలుసుకొని, టీడీపీ ప్రభుత్వంలో వారిని సంతోషంగా ఉంచేలా టీడీపీ మేనిఫెస్టో రూపకల్పన చేయాలని లోకేశ్ భావిస్తున్నట్లు తెలియజేశారు. గిట్టుబాటు ధరలేక, పండించిన పంట ఉత్పత్తులు కొనేవారు లేక రైతులు లబోదిబోమంటున్నారని, యువత ఉద్యోగ, ఉపాధిలేక బావురుమంటున్నారన్నారు. వారితో పాటు, మహిళానేతలు, కార్మికులు, కర్షకుల బాధలు తెలుసుకోవడానికే ఈ యువగళం సాగుతోందని ఆయన అన్నారు.

## చిరంజీవిరావును గెలిపించుకోవాలి : బండారు

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చిరంజీవిరావుని గెలుపించుకోవలసిన బాధ్యత ఉత్తరాంధ్ర ప్రభుత్వ ఉద్యోగులు, యువతపై వున్నదని మాజీ మంత్రి, తెలుగుదేశం సీనియర్ నేత బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గంలోని సుజాత నగర్‌లో మాజీ మంత్రి, తెలుగుదేశం సీనియర్ నేత బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చిరంజీవిరావుని పరిచయం చేస్తూ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టిడిపి అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు కూడా పాల్గొన్న ఈ సమావేశంలో బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ టైంకి జీతాలు కూడా ఇవ్వకుండా ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఈ ప్రభుత్వానికి చిరంజీవి రావుని గెలిపించి బుద్ది చెప్పాలని అన్నారు. ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి టిడిపి కార్యకర్తా చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. అభ్యర్థి



చిరంజీవిరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోని ఉద్యోగులు, నిరుద్యోగుల ఆకాంక్ష మేరకు తాను ప్రభుత్వ ఉద్యోగ సర్వీసు విడిచిపెట్టి, రాజకీయాల్లోకి వచ్చినట్టు చెప్పారు. ఉత్తరాంధ్ర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జగన్ పాలనలో రాష్ట్రం రావణకాష్టం : మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



జగన్ పాలనలో రాష్ట్రం రావణ కాష్టమైందని, నిన్న గన్నవరంలో జరిగిన విధ్వంసకాండకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి అన్నారు. అంతకు ముందు చంద్రబాబు నివాసంపై, టీడీపీ జాతీయకార్యాలయంపై జరిగిన దాడులన్నీ దాడులు చేసిన వారికి పదవులిచ్చి ప్రోత్సహించినతీరు జగన్ సైకో పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. శ్రీకాళహస్తిలో యువగళం పాదయాత్రలో ఆయన మాట్లాడుతూ లోకేశ్ పాదయాత్ర జగన్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. అందుకే పదేపదే పాదయాత్రను అడ్డుకోవడానికి కుట్రరాజకీయాలు చేస్తున్నాడని ఆయన అన్నారు. పోలీసుల్ని అడ్డుపెట్టుకొని లోకేశ్, చంద్రబాబుల్ని నిలువరించాలన్న జగన్ ఆలోచనలు ఎల్లకాలం సాగవని, 5కోట్లమంది ప్రజలు తనను అసహ్యించుకుంటున్న నేపథ్యంలో విధిలేకనే జగన్ చంద్రబాబు, లోకేశ్‌లను అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నాడు. లోకేశ్ కు యువత, మహిళలు బ్రహ్మరథం పడుతున్నారు. చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి చాలాచాలా అవసరం అనిచెప్పడానికి నిదర్శనం.. ఆయనసభలకు భారీ ఎత్తున తరలివస్తున్న ప్రజానీకమే అందుకు కారణమని ఆయన అన్నారు.

## మటుకుల గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం

ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ , ముటుకుల గ్రామం టిడిపి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



గన్నవరం ఘటనపై జిల్లా ఎస్పీ జాషువా చెప్పినవన్నీ అబద్ధాలే. రాష్ట్ర ప్రభుత్వం, వైసీపీ అరాచక శక్తులు కలిసి ఈ దాడి చేశారు. పులివెందుల ఫ్యాక్షనిజాన్ని గన్నవరంలో అమలు చేశారు. – టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య

## పట్టాభిపై పథకం ప్రకారమే దాడి : కొమ్మాలపాటి



ప్రశాంతతకు నిలయమైనా గన్నవరంలో వైసిపీ చేసిన దమనకాండ కుట్రపూరితంగా చేసిందని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. అధికార పక్షానికి తనదైన శైలిలో ఎప్పటికప్పుడు సవాల్ విసురుతూ ప్రభుత్వాన్ని ఇరకటంలో పెడుతూ, అధికార పక్షాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న పట్టాభిపై కక్షగట్టిన ప్రభుత్వం గన్నవరం ఘటనను ఆసరాగా చేసుకుని పట్టాభి అక్కడకు చేరుకోవడం తోనే దాడికి పాల్పడ్డారని అన్నారు పట్టాభిని 24 గంటల పాటు ఎవరు తీసుకెళ్లారో కూడా అర్థం కాకుండా, స్టేషన్లలో తిప్పుతూ థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గుచేటు అన్నారు.

## నేషనల్ హైవేపై కొండపల్లిలో ఆగిన 108 వాహనం



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం ఛత్తీస్గఢ్ నేషనల్ హైవే శాంతినగర్ వద్ద ఆగిపోయి ఉన్న 108 అంబులెన్స్ వాహనాన్ని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు పరిశీలించారు. అక్కడ ఉన్న అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగిపోయిన అంబులెన్స్ వాహనానికి ఒక టైరు పంపించిన దిక్కులేదు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది. వేలకోట్లు ఖర్చు పెడుతున్నాం అంటున్నారు. అన్ని ఇస్తున్నాం అని చెప్పే ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ మంత్రి సిగ్గుపడాలి. అంబులెన్స్ బండికి స్టెఫిని టైర్ కూడా పెట్టుకోలేని మీరు ప్రజల ప్రాణాలు ఏ విధంగా కాపాడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు.

## బాలకోటిరెడ్డికి టిడిపి నాయకుల నివాళి



నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి అంత్యక్రియలలో నరసరావుపేట నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ, చదలవాడ అరవిందబాబు పాల్గొని నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ బాలకోటిరెడ్డిని వైసీపీ గుండాలు హత్య చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ?ృలకు మన్నవ మోహనకృష్ణ గారు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## కొనకళ్ళ నారాయణ, కొల్లు రవీంద్ర గృహనిర్బంధం



కృష్ణాజిల్లాలో టిడిపి నేతల కొనకళ్ళ నారాయణరావు గారు కొల్లు రవీంద్ర గారు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ గన్నవరంలో వైసిపి రౌడీ మూకలు నియోజవర్గ కార్యాలయంలో చొరబడి చేసిన విధ్వంసంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలమీద నాన్ బెయిల్ కేసులు, సొంత బాబాయ్ హత్య కేసులో రాష్ట్ర పోలీసులు నిజాలు తేల్చలేకపోయారు గాని సిబిఐ ద్వారా రోజు రోజుకు నిజాలు బయటకు వస్తున్నాయన్నారు.

## చిరస్మరణీయుడు ఎర్రన్నాయుడు



జనహృదయాలలో చిరస్థాయిగా నిలిచిన ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ కింజరాపు ఎర్రన్నాయుడు అని తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. ఢిల్లీలో తెలుగువాడి గొంతును బలంగా వినిపించిన నేత, ఎంపీగా, కేంద్రమంత్రిగా తెలుగువారికి వన్నె తెచ్చిన నాయకుడు కింజారపు ఎర్రన్నాయుడని అన్నారు. గురువారం నాడు గొల్లపూడి కార్యాలయంలో ఎర్రన్న 66వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్లమెంటు సభ్యుడిగా, కేంద్రమంత్రిగా ప్రతి పదవికి వన్నెతెచ్చిన తెలుగుతేజమని కొనియాడారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



### ఎర్రన్నాయుడికి నివాళి

విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ లో కీ.శే.కింజరావు ఎర్రన్నాయుడు 66వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి విజయవాడ నాయకులు కీ.శే. కింజరావు ఎర్రన్నాయుడు 66వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



### 'జగనాసుర రక్తచరిత్ర'

బాబాయిని చంపిన వాళ్లను శిక్షించి రాష్ట్రాన్ని కాపాడండి అంటూ గోడపత్రికలను తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శావల దేవదత్ ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గ పరిధిలో గోడపత్రికలను అంటించి ప్రచారం నిర్వహించారు. సొంత బాబాయిని సైతం చంపడానికి వెనుకాడని సైకో ముఖ్యమంత్రి చేసిన నేరాన్ని తెలుగుదేశం పార్టీపై బురదజల్లే ప్రయత్నంలో నారాసుర రక్త చరిత్ర అని తన సొంత వైసిపి పాంప్లెట్ అయిన సాక్షి పేపర్లో వేసి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. కానీ న్యాయం ధర్మం ఎప్పటికైనా గెలుస్తుందని అన్నారు.



### ఎర్రన్నాయుడికి ఘన నివాళి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ లోక్ సభ సభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు, కీర్తిశేషులు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా నియోజకవర్గం పార్టీ కార్యాలయం నందు ఘన నివాళులు అర్పించిన టీమ్ టీడిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు అందించింది తెదేపా ప్రభుత్వమేనని గుర్తు చేశారు.
– కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

# జగన్మోహన్‌రెడ్డికి టైం దగ్గర పడింది : మాలేపాటి సుబ్బానాయుడు



టీడిపి అధికార ప్రతినిధి పట్టాభిపై పోలీసులే ముసుగు వేసుకొని దాడి చేయడం దుర్మార్గమని, జగన్మోహన్ రెడ్డికి టైం దగ్గర పడిందని కావలి నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రతలు కాపాడవలసిన పోలీసులు, దుర్మార్గంగా వ్యవహరించటం దేశంలో ఎక్కడా లేదని మండిపడ్డారు. రైతుల పొలాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం "నీరు-చెట్టు" పథకం క్రింద అనేక చెరువులు, కాలువలు అభివృద్ధి చేసింది. పనులు చేసిన సాగునీటి సంఘాల అధ్యక్షులకు బిల్లులు వై.సి.పి ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను ఆర్థికంగా నష్టపరచడానికి బిల్లులు చెల్లించక పోవటం దుర్మార్గమన్నారు. కోర్టుల జోక్యంతో బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి వస్తే బిల్లుల బకాయిల్లో 20శాతం తగ్గించి తీసుకోమని జిల్లా కలెక్టర్ ద్వారా బెదిరిస్తున్నారు. నిన్న ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని ఆయన హెచ్చరించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## 37 వ డివిజన్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు 37 వ డివిజన్ లో రామ్ నగర్ 3 వ వీధిలో "ఇదేం ఖర్మ" కార్యక్రమము చేయటం జరిగింది. ఈ కార్యక్రమములో డివిజన్ అధ్యక్షులు, శ్రీనాథ్, ఉపాధ్యక్షులు, బూత్ కన్వీనర్ లు ముత్తుపట్నం రవి, పఠాన్ షయాజ్, సీనియర్ నాయకులు ప్రసాద్,సత్యనారాయణ సింగ్, బిలీప్ పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం



ముస్లిం మైనారిటీల అభివృద్ధి టీడిపితోనే సాధ్యమని మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ తెదేపా బాధ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. మార్కాపురంలోని 9వ వార్డులో పఠాన్ ఇబ్రహీం నివాసంలో మార్కాపురం పట్టణ ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం ప్రముఖులు ,యువత తమను ఈ వైసీపీ ప్రభుత్వం కరివేపాకు లాగా వాడుకొని వదిలేసారని, మోసం చేసారని, అందుకే రగిలి పోతున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ముస్లిం సోదరులు బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు. ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు అందించినది తెదేపా ప్రభుత్వమేనని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి ,పట్టణ ముస్లిం పెద్దలు,యువత పాల్గొన్నారు.

# గన్నవరం విధ్వంసకాండపై ఎస్పీవన్నీ అబద్ధాలే : వర్ల రామయ్య




గన్నవరం విధ్వంసకాండపై కృష్ణాజిల్లా ఎస్పీ జాషువా చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలేనని, అక్క డ జరిగిన దారుణాలన్నీ రక్షకులు భక్షకులు సామూహికంగా జరిపినవేనని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య తేల్చిచెప్పారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో ఆయన మాట్లాడుతూ మనరాష్ట్రం, మనపోలీసులు, మన ఆసుపత్రి అయ్యేసరికి పట్టాభికి తగిలిన దెబ్బలు వైద్యులకు కనిపించలేదా అని, దొంతుచిన్నాని, అతని కుటుంబాన్ని ఫోన్లో బెదిరించిన వైసీపీ మూకలపై పోలీసులుచర్యలు తీసుకొని ఉంటే, గన్నవరం విధ్వంసకాండ జరిగేదా ఎస్పీ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో కాకుండా, ఏ హైదరాబాద్‌లోనో, లేక ఎంపీ రఘురామకృష్ణంరాజుని పరీక్షించిన ఆర్మీ ఆసుపత్రిలోనో పరీక్షచేయిస్తే, పట్టాభిని పోలీసులు ఎంత దారుణంగా హింసించారో ప్రపంచానికి తెలిసేది. పట్టాభిని కొట్టలేదన్న ఎస్పీ మాటలు అబద్ధాలకే పెద్ద అబద్ధం. పట్టాభిని కొట్టకపోతే, అతను సరిగా అన్నం కూడా తినలేని స్థితిలో ఎందుకున్నాడో ఎస్పీ సమాధానం చెప్పాలని ఆయన కోరారు. వల్లభనేని వంశీ దారుణాతి దారుణంగా తనను, తన కుటుంబసభ్యుల్ని దుర్భాషలాడారని దొంతుచిన్నా పోలీసులకు ఫిర్యాదు చేయడానికివెళ్తే, అతని గురించి స్థానిక వైసీపీ నేతలకు చెప్పింది మీ పోలీసులుకాదా అని అన్నారు.గన్నవరం హింసాకాండను పోలీస్ వ్యవస్థ ఎలా సమర్థించుకుంటుందని, నీ బాంచన్ దొరా అని ఊడిగంచేస్తూ, తప్పులమీద తప్పులు చేస్తున్న పోలీస్ అధికారులందరూ టీడీపీప్రభుత్వం రాగానే భారీమూల్యం చెల్లించుకుంటారని రామయ్య హెచ్చరించారు.

# రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని తరిమికొట్టాలి : అబ్దుల్ అజీజ్

అందరం కలిసి కట్టుగా పని చేసి పోరాడి రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని తరిమి కొట్టాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి షేక్. అబ్దుల్ అజీజ్ అన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వివిధ పార్టీల నేతలు టీడీపీలో చేరడం సంతోషంగా ఉందని, టీడీపీలో చేరిన వారికి హృదయ పూర్వకంగా స్వాగతం పలుకుతున్నమని నేటి నుంచి మీ ప్రతి బాధలో, సంతోషంలో టీడీపీ భాగస్వామ్యం అవుతుందని, 24-7 మీకు ఏ సమస్య వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారికి ఏదో ఒక రాజకీయ పార్టీలో చేరామన్న ఆలోచన ఉండకూడదని, బాధ్యతగా పదిమందికి సహాయపడే పరిస్థితిలో ఉండాలని, స్థానికంగా ఏ సమస్య వచ్చినా టీడీపీ వారు పరిష్కరిస్తారన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని తెలిపారు. రాబోయే రోజుల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకుంటే తప్ప ఈ రాష్ట్రం



బాగుపడదని. రాష్ట్ర ప్రజల కోసం వారి బిడ్డల భవిష్యత్తు కోసం సాయి శక్తుల కృషి చేయాలని అందుకు టీడీపీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని తెలిపారు.అందరం కలిసి పోరాడి పని చేసి రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని తరిమికొట్టాలని సూచించారు.కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అరాచకమే వైసీపీ రాజ్యాంగంగా పాలన సాగిస్తోంది. వైసీపీనేతల అరాచకాలకు వత్తాసు పలుకుతున్న అధికారులు రాబోయేకాలంలో గడ్డుకాలం ఎదుర్కోవాల్సి ఉంటుంది.
- పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్



# ఎర్రన్నాయుడికి ఘనంగా నివాళులు



ఎర్రంనాయుడు 66వ జయంతి కార్యక్రమాన్ని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ,కడప నియోజకవర్గ ఇంచార్జ్ అమీర్ బాబు ఆధ్వర్యంలో ఎర్రం నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ... ఎర్రం నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రజలకు గుర్తుండిపోయేలా విలువలతో కూడిన రాజకీయం, నిరంతరం బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. చిన్న వయసులోనే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి శ్రీకాకుళం ముద్దుబిడ్డగా ఉండి పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు.

**తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ..**

ఏర్పేడు మండలం జీపాల్యం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, కీర్తిశేషులు కింజరపు ఎర్రంనాయుడు జయంతిని నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈరోజు వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో నారా లోకేష్ తో పాటు నాలుగు రోజుల పాటు యువగళం అబ్జర్వార్ గా ఉన్న మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి. కింజరపు నాయుడుఎర్రం అల్లుడు అద్దిరెడ్డి, జీద రవిచంద్ర, గాలిభాను శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాగులకట్టలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని నాగులకట్ట 6వ వార్డులో " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడి పాల్గొన్నారు.. ముందుగా చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, యువకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి తిరుగుతూ మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతికి పాటు పడాల్సిన ఈ రాష్ట ప్రభుత్వం వారిని ఆర్థికంగా నడ్డి విరుస్తున్న రీతిని వివరించారు. బస్ చార్జీలు, కరెంటు చార్జీలు, ఇంటి పన్ను పెంచిందన్నారు. శనగ పంటకు మద్దతు ధర కల్పించకపోవడం బాధాకరమన్నారు.అలాగే మార్చి 13 న జరగబోయే పశ్చిమ రాయలసీమ పట్టుబద్రుల అభ్యర్థిగా పోటీ చేయుచున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి గెలిపించవలసినదిగా అభ్యర్థించారు.

# కాల్వ శ్రీనివాసులను విమర్శించే స్థాయా నీది ..?



మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుని విమర్శించే స్థాయి వైసీపీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బోజ రాజ్ నాయక్ కు లేదని జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మల్లి తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఉదయం రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. 2014 ఎన్నికల్లో ఓటమితో ఉనికిని కోల్పోయిన మీ నాయకుడు కాపు రామచంద్రారెడ్డి నాలుగేళ్లు బళ్లారికి మకాం మార్చింది వాస్తవం కాదా అంటూ నిలదీశారు. మా నాయకుడు కాలవ శ్రీనివాసులు ప్రతిపక్షంలో నాలుగేళ్లు ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే కాపు నేతృత్వంలో రాయదుర్గం నుండి బళ్లారికి అక్రమంగా ఇసుకను వైసీపీ నాయకులే తరలిస్తున్నారని ప్రజలకు స్పష్టంగా తెలుసు అన్నారు. కాలవ శ్రీనివాసులు రూ.4500 కోట్లతో రాయదుర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. నాలుగేళ్లలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పగలరా అంటూ బోజ రాజ్ నాయక్ ను ప్రశ్నించారు. రాయదుర్గంలో కర్ణాటక మద్యం విచ్చలవిడిగా ఎరులైపారుతోందన్నారు. రాయదుర్గంలో ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి రాబోయే ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడిస్తారని తెలిపారు.



హిందూపురం నియోజకవర్గం మొదటి వార్డు పరిధిలో గల ప్రభుత్వ, ప్రయివేటు విద్యాలయాలలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాలరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న ఐటీడీపీ సభ్యులు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## రామిరెడ్డిపల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

కొండాపురం మండలం రామిరెడ్డి పల్లి గ్రామంలో ఇదేమి ఖర్మమన రాష్ట్రానికి కార్యక్రమాన్ని జమ్మల మడుగు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. యువకులు, నాయకులతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరించారు. గ్రామంలోని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరును కలిసి తెలుగు దేశం పార్టీ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ శాసనమండలి అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ప్రణాళికపై సమీక్ష

కంబదూర్ మండలం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ప్రణాళికపై టిడిపి సీనియర్ నాయకులు సమావేశం నిర్వహించారు. కంబదూర్ మండలంలో మండల కన్వీనర్ కె.శివన్న ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కె.రామమోహన్ చౌదరీ ,మాజీ లీడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, సీనియర్ నాయకులు దండా వెంకటేసులు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, జిల్లా కార్యదర్శి బాబయ్య ,మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, క్లస్టర్ ఇంచార్జి తిమ్మరాయుడు, మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కొండ సుంకేశులలో ఇంటింటికి ప్రచారం

జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆదేశాల మేరకు పెద్ద ముడియం మండలం కొండ సుంకేసుల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డి, కొండ సుంకేసుల గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు. మురలీధర్ రెడ్డి.మాధవరెడ్డి. శివరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, మద్దిలేటి రెడ్డి.రంగప్ప, సురేష్, అమీర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



తెలుగుదేశం వెలుగుకిరణం, ప్రజాబంధు, మాజీ కేంద్రమంత్రి దివంగత కింజరాపు ఎర్రంనాయుడు గారి జయంతి సందర్భంగా ఆయన స్మృతిలో నివాళులుఅర్పిస్తున్నాను. ప్రజల హృదయాలలో ఎర్రన్న ఎప్పటికీ జీవించే ఉంటారు. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## నిరుపేదలకు కడుపు నింపడమే టిడిపి లక్ష్యం: ఉన్నం

కష్టాల్లో ఉన్న నిరుపేదలకు కడుపు నింపడమే టిడిపి లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో గురువారం ఆర్డిటి ఆసుపత్రి, టిడిపి కార్యాలయం వద్ద అన్నదానంకు విశిష్ట స్పందన లభించిందన్నారు. ఈ అన్నదానమును పట్టణంలో పనుల నిమిత్తం వచ్చినవారు, పాఠశాలల, కళాశాలల విద్యార్థులు అన్నదానం సద్వినియోగం చేసుకున్నారు. అన్నదానం తిన్న ప్రతి ఒక్కరూ ఉన్నం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎర్రన్నాయుడికి లోకేష్ ఫౌండేషన్ నివాళులు



తెలుగుదేశం పార్టీ దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు 66వ జయంతి సందర్భంగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ గురువారం కాకినాడ లో ఘన నివాళులు అర్పించింది. స్థానిక పెద్దమార్కెట్ సమీపంలోని ఫౌండేషన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు తదితరులు యర్రంనాయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రంనాయుడు తన కంచుకంఠంతో ప్రజా సమస్యలను పార్లమెంటులో లేవనెత్తి పరిష్కరించేవారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా వారి కుమారుడు రామ్మోహన్ నాయుడు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈసందర్భంగా జనార్దన్ కేరేజ్ ద్వారా పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర భవిష్యత్తు కోసం వేపాడ చిరంజీవి రావుని గెలిపిద్దాం



ఉత్తరాంధ్ర పట్టభద్రులు శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన అభ్యర్థిగా డా. వేపాడ చిరంజీవి రావు పోటీ చేస్తున్నారని , బుధవారం నామినేషన్ దాఖలు చేశారని విజయనగరం తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు తెలియజేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టి స్కూల్ టీచర్ గా, జూనియర్ కళాశాల లెక్చరర్ గా, డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా, కాంపిటీటివ్ రంగంలో కూడా ఫ్యాకల్టీగా వేలాది మందికి విద్యను నేర్పించి అందరికీ సుపరిచితులైన వ్యక్తి వేపాడ చిరంజీవిరావు అని అన్నారు. నిరుద్యోగులకు పాటు ఉద్యోగుల కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టి, పట్టభద్రులు అందరికీ ఈ విషయం తెలియజేసి, మార్చి 13న జరగనున్న ఎన్నికల్లో వారి మొదటి ప్రాధాన్యత ఓటును మన చిరంజీవిరావు కి వేసేలా చేయాల్సిందిగా ఆయన కోరారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వైసీపీ



ప్రజాస్వామ్యాన్ని వైసిపి అపహాస్యం చేస్తుందని పామర్రు టిడిపి ఇన్‌చార్జ్ వర్ల కుమార్‌రాజా అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. గురువారం నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి పార్టీ శ్రేణులతో కలిసి గన్నవరంలో జరిగిన ఘటనకు నిరసన వ్యక్తం చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎవరైనా సరే నిరసన తెలియజేసే హక్కు ప్రజాస్వామ్యం కల్పించిందని అలాగే ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజలకు తెలియజేసే బాధ్యత ప్రతిపక్షాలపై ఉన్నదని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తుంటే భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. ఇలాంటి దౌర్జన్యకర సంఘటనలు భౌతిక దాడులు చేయడం దారుణమన్నారు అధికారంలో ఉన్నాం కదా అని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే రాబోవు రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్, ఈడే నాని, పట్టణ అధ్యక్షులు పరస సుబ్రహ్మణ్యం, మంతెన రామాంజనేయులు, మైనేని ఇందిరా, లాజరస్, వల్లూరు పల్లి గణేష్, మండపాక శంకర్ బాబు, చాట్ల రమేష్ పాల్గొన్నారు

## మస్తాన్ వలి దర్గాలో టిడిపి ఇన్‌ఛార్జ్ ప్రార్థనలు



ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి కంభం పట్టణంలోని మస్తాన్ వలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కంభం పట్టణానికి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన టిడిపి ఇన్చార్జ్ అశోక్ రెడ్డికి ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి అత్తరు హుస్సేన్ దాదా ఆయనకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు. తరువాత పట్టణంలోని దర్గాలో ప్రార్థనలో నిర్వహించిన టిడిపి ఇన్చార్జ్ అశోక్ రెడ్డి తర్వాత ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అతి త్వరలో జరగనున్న టిడిపి ఎన్నికలలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని గురువారం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. టిడిపి అభ్యర్థిని గెలిపించుకోవడం వల్ల ప్రజల హక్కులను కాపాడుకోవచ్చని అలానే ప్రజల సమస్యలను అధికార పార్టీ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రజలు గమనించి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన శ్రీకాంత్ కు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఆయన గెలుపుకు కార్యకర్తలు కూడా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ప్రణాళిక విధి విధానాలపై సమావేశం

కంబదూరు మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ప్రణాళిక విధి విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల మండల కన్వీనర్ శివన్న ఆధ్వర్యంలో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామమోహన్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలను సూచించారు. ఈ సమావేశంలో మాజీ లీడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, సీనియర్ నాయకులు దండా వెంకటేసులు,



మాజీ సర్పంచ్ శ్రీరాములు, జిల్లా కార్యదర్శి బాబయ్య , మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, క్లస్టర్ ఇన్చార్జ్ తిమ్మరాయుడు, మారుతిప్రసాద్, తెలుగు యువ నాయకులు ఐపార్శపల్లి ప్రభాకర్, రజనీకాంత్, సుధాకర్, రాజు, గంగాధర్, అల్లభకాష తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎర్రన్నాయుడు 66వ జయంతి వేడుకలు

గంపలగూడెం: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు 66వ జయంతి గురువారం గంపలగూడెం మండల తోటమూల గ్రామం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రంనాయుడు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగురైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కృష్ణాజిల్లా పెనమలూరు మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా ఎర్రన్నాయుడు జయంతి



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆవిర్భావం నుండి పేద ప్రజల ఆశాజ్యోతిగా, వెనుకబడిన వర్గాల పెన్నిధిగా ఉత్తరాంధ్రలో పార్టీకి పెట్టని కోటగా ఎటువంటి మచ్చ లేని విలువలతో కూడిన రాజకీయాలకు చిరునామా స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు అని బోడే ప్రసాద్ కొనియాడారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1948



జయరామ్ జయలలిత జయంతి. అన్నా డీఎంకే అధినేత్రి అయిన ఆమె తమిళనాడు ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారు.

**మన చంద్రన్న**

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

**ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలు**

కుప్పంలో వ్యవసాయ అభివృద్ధి, మార్కెటింగ్ సౌకర్యాల కల్పన కోసం 27 ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలను సొసైటీలుగా నమోదు చేయించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



శుక్రవారం, 24 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు

**హంద్రినీవా**



రాయలసీమ 4 జిల్లాలలో 6 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తూ 33 లక్షల మందికి త్రాగునీరు అందించి, రాయలసీమ రైతుల కష్టాలు తీర్చటంకోసం "హంద్రినీవా" ప్రాజెక్ట్ రూపకల్పన చేసిన రైతు బాంధవుడు అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## ప్రచార ఆర్భాటం కోట్లాది ధనం వృథా

అంతులేని ప్రచార దాహంతో జగన్ ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్నారు. వైసీపీ సర్కార్ పత్రికలకు ప్రకటనల రూపంలో కోట్లు గుమ్మరిస్తున్నది ప్రభుత్వ సొమ్ము ప్రకటనల పాలైనట్టుగా తయారైంది. ఈ వ్యవహారం రోజు రోజుకు శృతి మించుతుంది. ఒకే పథకానికి పదేపదే ప్రకటనలు ఇస్తూ కోట్ల రూపాయల ప్రజల సొమ్మును దుబారా చేస్తున్నారు. సీఎం జగన్ బటన్ నొక్కినప్పుడల్లా సొంతం మీడియాకు, అనుకూల పత్రికల పంట పండుతోంది. దీనికి చక్కటి ఉదాహరణ బుధవారం నాటి వ్యవహారాన్ని చెప్పుకోవచ్చు. వైయస్సార్ లా నేస్తం పేరుతో జగన్ సర్కార్ జూనియర్ లాయర్లకు స్టయిఫండ్ ఇస్తోంది. 2,001 మంది లాయర్ లబ్ధిదారులకు కోటి 55 వేల రూపాయలు జగన్ విడుదల చేశారు. కానీ దీన్ని ప్రచారం నిమిత్తం ప్రకటనలు రూపంలో మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ పథకం కింద వరుసగా నాలుగో సారి నిధులు జమ చేశారు. అయితే ఈ పథకాన్ని ఇప్పుడే ప్రారంభిస్తున్నట్టుగా పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చారు. ఏ పథకమైన జగన్ బటన్ నొక్కినప్పుడు పెద్ద ఎత్తున ప్రకటనలు ఇవ్వడం ఆనవాయితీగా మారిపోయింది. సాధారణంగా పథకం ప్రారంభించినప్పుడు ప్రభుత్వం ప్రకటనలు ఇస్తుంటుంది. అయితే కొనసాగింపు పథకాలకు కూడా జగన్ సర్కార్ ఏటా కోట్లాది ప్రజాధనం దుర్వినియోగం చేయడంతో విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రచారం విషయంలో గతంలో ఎప్పుడు లేని విధంగా జగన్ ప్రభుత్వం ఎన్నో కొత్త పద్ధతులు అలంబిస్తుంది. అధికారంలోకి రాగానే ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేయించారు. ఎక్కడ చూసినా ప్రభుత్వ ఆఫీసులో ఆయన ఫోటోలు పెట్టించారు. రైతు పట్టాదారు పాస్ పుస్తకాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ పీ చీటీలు దేనిని వదలకుండా ప్రచారానికి వాడుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని గమనిస్తోంది. ఇందుకు పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి సీతారామన్ అన్న మాటలు ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఒక రాష్ట్ర ప్రభుత్వం సమయానికి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని అన్నారు. సదరు ప్రభుత్వం నిధులను భారీగా ప్రకటనలకు ఖర్చు చేయటమే దుస్థితికి కారణమని ఆర్థిక మంత్రి అన్నారు. నేరుగా రాష్ట్రం పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అది జగన్ సర్కారుకు ఉద్దేశించి నట్టివేనని అప్పట్లో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పథకాలు ప్రవేశపెట్టి అవసరమైన సాయం చేయడంలో తప్పు ఏమీ లేదు గాని కానీ కోట్ల రూపాయలు ప్రకటన రూపంలో ఖర్చు చేస్తే ఆయనకు ప్రచారం తప్ప ప్రజలకు ప్రయోజనం ఉండదు. ఆ సొమ్మును సంక్షేమ పథకాలు కేటాయిస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోంది. కానీ జగన్ కావాల్సింది ప్రజా సంక్షేమం కాదు. ఓట్లు కాబట్టి ఆ ప్రకటనల ద్వారా ఆయన ఈ ఆనవాయితీ మానుకుంటారని ఆశించలేము. సకాలంలో జీతాలు, పెన్షన్లు రాక ఇబ్బంది పడుతున్న వారు లక్షల్లో ఉన్నారు. వారు ప్రజలే. వారి కష్టాలు జగన్ కు తెలియనవి కాదు కదా.


## కన్నా చేరిక టిడిపికి గెలుపు సంకేతమే!




శ్రీనివాస ప్రసాద్

సీనియర్ నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ తెలుగుదేశం పార్టీలో చేరటం రాష్ట్ర రాజకీయాలలో పెద్ద చర్చనీయాంశం అయింది. రాజకీయ పార్టీలలో నాయకులు చేరటం, పార్టీ వీడటం సహజంగా జరిగే ప్రక్రియే. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో కన్నా టిడిపిలో చేరటం ప్రత్యేకత సంతరించుకున్నది. రాష్ట్ర రాజకీయాలలో కన్నా ఎంతో పరిపక్వత, పరిణితి చెందిన నాయకుడు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఆయన సొంతం. 1989 నుంచి 2014 వరకు ఏకధాటిగా శాసనసభలో ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడల్లా ముఖ్యమంత్రిగా ఎవరున్నా కన్నా మంత్రిగా వున్నారు. కన్నా శాసనసభ్యునిగా ఎన్నికైన అనంతరం మొదటి రెండు సంవత్సరాలు మాత్రమే ఖాళీగా వున్నారు. అనంతరం 1991లో తొలిసారి మంత్రి అయ్యారు. అయిదుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్ ప్రతిపక్ష స్థానంలో వున్నప్పుడు సైతం పీఏసీ ఛైర్మన్‌గా కన్నా కేబినెట్ హెూదాతో వున్నారు. శాసనసభలో కన్నాది ఓటమి ఎరుగని రాజకీయ ప్రస్థానం. రాష్ట్రా విభజనానంతర పరిస్థితుల్లో కన్నా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు. కన్నాలో నిబద్ధత, సామర్థ్యాన్ని చూసిన బిజెపి, సైద్ధాంతిక నియమావళిని పక్కనబెట్టి రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టబెట్టింది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర భవిష్యత్ ను పరిరక్షించుకోవాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని భావించి, బిజెపిని వీడి తెలుగుదేశంలో చేరారు. కన్నా చేరిక నిస్సందేహంగా తెలుగుదేశం పార్టీకి అదనపు బలాన్ని చేకూరుస్తుందని చెప్పవచ్చు. విద్యార్థి దశనుంచి రాజకీయాలను అవపోసన పట్టిన కన్నా అంచెలంచెలుగా ఎదిగి బిజెపి వంటి పెద్ద జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం మంత్రిగా పనిచేయటంతో ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలోనూ కన్నా కు విస్తృత పరిచయాలు. అనుచరగణం వుంది. కన్నాకు సొంత సామాజిక వర్గంలోనూ మంచి పట్టు వుంది. అయినా ఏనాడూ కన్నా సామాజిక చట్రంలో ఇరుక్కోలేదు. ఇతర సామాజిక వర్గాలు అన్నింటితోనూ కన్నాకు సాన్నిహిత్యం వుంది. కన్నాతో పాటు టిడిపిలో చేరిన తాళ్ల వెంకటేష్ యాదవ్, ఎస్ ఏం నిజాముద్దీన్ వంటి నాయకులు వేర్వేరు సామాజిక వర్గాలకు చెందినవారు. వారిలో తాళ్ల వెంకటేష్ యాదవ్ బిజెపి ఓబీసీ విభాగానికి జాతీయస్థాయిలో నాయకునిగా వున్నారు. నిజాముద్దీన్ దివంగత టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు ఎస్ ఏం లాల్ జాన్ బాషా సోదరుడు. బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వున్న నిజాముద్దీన్ కన్నాతోనే రాజకీయ పయనం సాగిస్తున్నారు. వీరేగాక జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో వున్న నాయకులు ఎంతోమంది కన్నాతో పాటు టిడిపిలో చేరారు. సుదీర్ఘరాజకీయ అనుభవం వున్న కన్నా విపక్ష పార్టీలో చేరటం సంచలనమే. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కన్నా చేరిక ఒక సంకేతంగా భావించవచ్చు. టిడిపి చేరిన తర్వాత మీ అజండా ఏమిటి అని అనుచరులు ప్రశ్నించినప్పుడు, నాకంటూ ప్రత్యేక అజండా ఏమీ వుండదు. పార్టీలో చేరిన మరుక్షణం నుంచి నా నాయకుడు చంద్రబాబు. నాయకుడి ఆదేశాలు పాటించటమే నా అజండా అని కన్నా సమాధానం ఇచ్చారు. ఇది ఆయన రాజకీయ పరిణితికి, ఒక పార్టీ లేదా నాయకుని పట్ల వుండే నిబద్ధతకు నిదర్శనం.

# ప్రజావాణి



# చైతన్యరథం

https://www.telugudesam.org/

"యువగళం స్పందన చూసి ప్రభుత్వం భయపడుతుంది. నీలిసానిపేటలో మాట్లాడుతున్న లోకేశ్‌ను అడ్డుకోవడం దుర్మార్గం. నిల్చున్న స్టూల్ లాక్కుని వెళ్లడం సర్కార్ నిరంకుశ వైఖరికి పరాకాష్ఠ. జనంబాధలు పోవాలంటే తెలుగుదేశం రావాలి. - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## వెంటనే రాజీనామా చేయాల్సిందే: ఆనం



బాబాయి హత్యకేసులో యడుగంటి సంధి రక్తచరిత్ర బట్టబయలైందని, సిగ్గులేకుండా ఇప్పటికీ ఎంపీ, సీఎంలుగా కొనసాగడం తగదని వెంటనే రాజీనామా చేయాలని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులే వివేకానందరెడ్డిని హతమారిస్తే, సొంత పత్రిక సాక్షిలో నారా వారి రక్తచరిత్ర అని రాస్తారా?.. ఒక కుటుంబాన్ని వీధిలోకి లాగుతారా?.. అంటూ మండిపడ్డారు. వెంటనే ఎండీ వైఎస్ భారతి, ఎడిటోరియల్ డైరెక్టర్ సజ్జల రామకృష్ణారెడ్డి, చంద్రబాబుని క్షమాపణ కోరాలన్నారు. సొంత బాబాయినే చంపిన వారికి మిగిలిన వారంటే లెక్కేముంది... ఎంత మందినైనా చంపడానికి సిద్ధపడతారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని ఆనం వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. కాగా.. వివేకా హత్య కేసులో సూత్రదారులను, పాత్రదారులను సీబీఐ మరోసారి వెలుగులోకి తెచ్చింది. సునీల్ బెయిల్‌ను వ్యతిరేకిస్తూ..హైకోర్టులో 68పేజీల కౌంటర్ పిటిషన్‌ను సీబీఐ దాఖలు చేసింది. పిటిషన్‌లో వివేకా హత్య ఆరంభం నుంచి అంతమొందించే వరకూ అందరి పాత్రలను పూస గుచ్చినట్లు సీబీఐ వివరించింది. చంపించింది ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి అని.. హత్యకు కుట్ర పన్నింది ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి అని.. అమలు చేసింది దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి అని సీబీఐ తేల్చి చెప్పింది. చంపింది ఎర్రగంగిరెడ్డి, సునీల్, ఉమాశంకర్ రెడ్డి, దస్తగిరి అని సీబీఐ బృందం తేల్చింది. సీబీఐ బట్టబయలు చేసిన వివేకా హత్య కేసు వివరాలతో.. పులివెందులతో పాటు కడప ఉమ్మడి జిల్లాలో వివేకా హత్య కేసు మరోమారు హాట్ టాపిక్‌గా మారింది.

## రైతాంగాన్ని బికారుల్ని చేయడమే జగన్ లక్ష్యం: మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



రాష్ట్ర రైతాంగాన్ని బికారుల్ని చేయడమే జగన్ లక్ష్యమని తెలుగురైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. ప్రభుత్వం మోసపూరిత ప్రకటనలతో, కల్లబొల్లిమాటలతో వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 80లక్షల టన్నులధాన్యం ఉత్పత్తి అయితే, ప్రభుత్వం కేవలం 29లక్షల టన్నులు మాత్రమే సేకరించి చేతులెత్తేసిందన్నారు. తాము కొనాలనుకున్న విధంగా నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారమే ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని అధికారులు చెప్పడం, ముమ్మాటికీ రైతాంగాన్ని నట్టేట ముంచడమే అన్నారు. సంక్రాంతి పండుగ తర్వాతనే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ధాన్యం నూర్పిళ్లు జరిగాయన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని రైతులవద్ద 3లక్షలటన్నుల ధాన్యం ఉండిపోయిందన్నారు. హార్వెస్టర్లద్వారా కాకుండా కుప్పలువేసిన ధాన్యంకల్లాలను ఇప్పుడు నూర్పిళ్లు చేస్తున్నారు. ఇప్పుడు ఆధాన్యం ఎవరు కొంటారా అని ఆయా నియోజకవర్గాల్లోని ధాన్యం రైతులు లబోదిబోమంటున్నారన్నారు. తెలంగాణలో ఏటా కోటిటన్నులకుపైగా ధాన్యం సేకరించి, మూడోరోజే రైతులకు డబ్బులిస్తుంటే, ఏపీలో మాత్రం నెలలు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్ల తాలూకా బకాయిలు అన్నదాతలకు అందడంలేదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం రైతులకు నేటికీ రూ.1846కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఉందోలేదో తెలియని వ్యవసాయశాఖ విధానాలు ధాన్యంరైతులకు శాపంగా మారాయన్నారు. జగన్ ప్రభుత్వ దుశ్చర్యలు, దుర్మార్గాలతో రాష్ట్రరైతాంగం పరిస్థితి పెనంపై నుంచి పొయ్యి లో పడినట్లైందన్నారు. రైతుభరోసా పేరుతో జగన్ ఇచ్చే రూ.7,500లతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పెరిగిన ఎరువులు, పురుగుమందుల ధరలు, కూలీఖర్చులు, విద్యుత్ బిల్లులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. చంద్రబాబు హాయాంలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో భూములుధరలు పెరిగాయని, పరిశ్రమలరాకతో రాయలసీమలోని భూములకుకూడా డిమాండ్ పెరిగిందన్నారు. కానీ జగన్ రాకతో భూములువిలువ పడిపోయి.. రైతులు అప్పులపాలై, ప్రభుత్వంఇచ్చే ముష్టితో ఎందుకూ కొరగానివారిగా మిగిలిపోయారన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టి, వరిరైతులుకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని తెలుగురైతు విభాగం డిమాండ్ చేస్తోందన్నారు. ప్రభుత్వం రైతులసమస్యలపై స్పందించ కపోతే, టీడీపీ ఆధ్వర్యంలోని తెలుగురైతువిభాగం రైతులకు న్యాయంచేసేవరకు పోరాడుతుందని హెచ్చరించారు.

## హత్యను గుండెపోటుగా చిత్రీకరంచడం జగన్‌కే సాధ్యం: బొండా ఉమ



పక్కాగా, పకడ్బందీగా మర్డర్ ప్లాన్ చేయడం, సాక్ష్యాధారాలు మాయంచేయడం, గొడ్డలిపోటుని గుండెపోటుగా చిత్రీకరించడం గుండెలుతీసిన బంటుఅయిన జగన్‌కే సాధ్యమైందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఇంటర్నేషనల్ క్రైమ్ థ్రిల్లర్‌ను తలదన్నేలా, జగన్ అండ్ కో నడిపించిన వివేకాహత్యోదంతంపై రోజుకొకటిగా సీబీఐ వెల్లడిస్తున్న వాస్తవాలతో ప్రజలు నోళ్లు వెళ్లబెడుతున్నారన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "వివేకాహత్యకేసులో సీబీఐ నిందితులుగా నమోదుచేసిన ఏ1 గంగిరెడ్డి, ఏ2 సునీల్ యాదవ్, ఏ3 గజ్జెల ఉమాశంకర్ రెడ్డి, ఏ4 దస్తగిరి, ఏ5 డీ.శివశంకర్ రెడ్డిల పాత్ర, ప్రమేయం, హత్య జరిగేవరకు వారికి అవినాశ్ ఇచ్చిన డైరెక్షన్ పై, సీబీఐ వాస్తవాలు బయటపెడుతున్న సమ యంలో ఇప్పటివరకు బయటకువచ్చిన అంశాలపై ముఖ్యమంత్రి నోరువిప్పాల్సిన సమయం వచ్చింది. వివేకాహత్యతో జగన్మోహన్‌రెడ్డికి ఏం ప్రయోజనమో.. సీబీఐ తాజాగా వేసిన 38పేజీల అఫిడవిట్ స్పష్టంచేస్తోందని గుడివాడగూండా కొడాలినాని తెలుసుకుంటే మంచిది." అని ఆయన అన్నారు. ఒకకన్ను..మరోకన్నుని ఎలా పొడిచిందో సీబీఐ తాజా అఫిడవిట్‌లోని అంశాలతో తేలిపోయిందన్నారు. వివేకాహత్యలో సూత్రధారులు, పాత్రధారులతోపాటు మొత్తం ప్లాన్ ఎగ్జిక్యూట్ చేసిన వారిందు ఎవరనేది సీబీఐ అఫిడవిట్ తో తేటతెల్లమైందన్నారు. సీబీఐ అఫిడవిట్‌ను తాడేపల్లి ప్యాలెస్‌కు పంపిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికీ నోరువిప్పకుండా నటించాలని చూస్తే, అది ఆయనకే ప్రమాదకరమని హెచ్చరించారు. సీబీఐ తాజాగా తెలంగాణ సీబీఐకోర్టులో వేసిన అఫిడవిట్‌తో జగన్, అవినాశ రెడ్డి, భాస్కర్‌రెడ్డిల ప్రమేయం, ప్రోద్భలంతోనే హత్యజరిగినట్టు తేలిపోయిందన్నారు. బాబాయ్ హత్యపై అబద్ధాలు, కట్టుకథలు చెప్పి, ఇంకా మొసలికన్నీరు కారుద్దామని జగన్ భావిస్తే, తన గొయ్యి తాను తీసుకున్నట్టేనని హెచ్చరించారు. వివేకాహత్యతో జగన్ రెడ్డికి ఏంలాభమన్న కొడాలినాని, సీబీఐ తాజా అఫిడవిట్లోని అంశాలపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వివేకాహత్యలో పాల్గొన్న వారికి అవినాశ్ రెడ్డే ఆశ్రయం ఇచ్చాడని సీబీఐ చెప్పిందన్నారు. ఎంపీ టిక్కెట్ తనకురాకుండా అడ్డువస్తున్నాడనే అవినాశ్‌రెడ్డి, వివేకాను హత్యచేయించాడని, సెటిల్‌మెంట్లు, డబ్బులావాదేవీలకు సంబంధించి గంగిరెడ్డి హత్యలో పాలుపంచుకున్నాడని, డీ.శివశంకర్ రడ్డేమో గతంలో తన ఎమ్మెల్సీ సీటుకి వివేకా అడ్డువచ్చాడన్న అక్కసుతో, జగన్‌మో తనమాటను ప్రతిసారి వివేకానందరెడ్డి కాదంటున్నాడన్న అక్కసు.. ఇవన్నీ కలిసే వివేకాను బలిగొన్నాయని సీబీఐ స్పష్టంగా తాజా అఫిడవిట్లో పేర్కొన్నదన్నారు. అఫిడవిట్ మొత్తం చదివాక.. కొడాలినాని నోరుతెరిస్తే మంచిది. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దేవాళ్లలో కొడాలినాని ముందుంటారన్నారు. అలాంటివాడు సంబంధం లేకుండా, వాస్తవాలు తెలుసుకోకుండా ఏదేదోవాగితే.. తాము పట్టించుకొని, తమ సమయాన్ని వృథాచేసుకోవాల్సిన పనిలేదని బొండా ఉమా స్పష్టం చేశారు.

## సిసి ఫుటేజ్ పరిశీలించి చర్యలు తీసుకోవాలి: కొనకళ్ల



సీఐ కనకరాజు తలకు గాయాలు అవడానికి కారణమైనవారు ఎవ్వరో ప్రపంచానికి మొత్తానికి తెలుసని, గంటన్నర సిసి టివి ఫుటేజ్ పరిశీలించి చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. గన్నవరంలో వైసిపి రౌడీ మూకలు నియోజవర్గ కార్యాలయంలో చొరబడి చేసిన విధ్వంసంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలమీద నాన్ బెయిల్ కేసులు పెట్టడం దారణమన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసుల మీద తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సొంత బాబాయ్ హత్య కేసులో రాష్ట్ర పోలీసు వారు నిజాలు తీర్చలేక పోయారు గాని సిబిఐ ద్వారా రోజు రోజుకు నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ వారిపైన అక్రమ కేసులు పెడదనికి నాన్ బెల్ కేసులు పెడతానికి రాష్ట్ర పోలీస్ వారు ముందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించిన వారి పైన కేసులు పెట్టడం వల్ల కాక ఈరోజు తెలుగుదేశం పార్టీ నాయకుల మీద కేసు పెట్టడం పోలీస్ వారి పక్షపాత ధోరణికి నిదర్శనమన్నారు. ఎస్పీ సుమోటో కేసుగా బుక్ చేసి చర్యలు తీసుకుంటున్నామని చెప్పడం ఆశ్చర్యంగా ఉందని, రాత్రి నేను 5 ఫిర్యాదులు ఇచ్చి రసీదు తీసుకోవడానికి నాకు గంటన్నర టైం పట్టిందని పోలీసు వ్యవస్థ ఇంత దారుణంగా మారిందన్నారు. ఇప్పటినుండి అయినా పోలీసులు నిష్పక్ష పాతంగా వ్యవహరించి న్యాయం చేయాలని ఆయన అన్నారు.

## ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తున్న జగన్: వెంకటరత్నం



జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వెంకటరత్నం అన్నారు. యువగళం క్యాంపును విలేకరులతో మాట్లాడుతూ లోకేశ్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి వైసిసిలో వణుకు పుట్టిందన్నారు. అందుకే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. లోకేశ్ పాదయాత్రలో అన్ని వర్గాల వారు తమ సమస్యలు యువనాయకుడికి చెప్పకుంటున్నారన్నారు. యువగళం లక్ష్యం అదే అని ఆయన అన్నారు. జగన్ పరిపాలన దుర్మార్గంగా ఉందన్నారు. అందుకే రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు దృష్టిలో పెట్టుకుని ప్రజలలోకి వెళ్లి న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ పాదయాత్ర జరుగుతుందన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



మేఘాలయాలో ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారాయి. తాజాగా ఓ సంచలన ప్రకటన చేశారు. మేఘాలయాలో ప్రతి ఒక్కరూ గొడ్డు మాంసం తింటారని వెల్లడించారు.
- ఎర్నెస్ట్ మౌరీ, బిజేపీ అధ్యక్షుడు

# పళనిస్వామికే పార్టీ తాంబూలం

## అన్నాడిఎంకే వివాదంపై 'సుప్రీం' స్పష్టీకరణ



అన్నాడీఎంకే నాయకత్వ వివాదంలో ఓ పన్నీర్‌సెల్వానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ చిహ్నం రెండాకుల తాంబూలం ఈపీఎస్‌కే లభించింది. ఏఐఏడీఎంకే పార్టీ సింగిల్ లీడర్‌గా ఈపీఎస్‌గా పేరుగాంచిన ఎడప్పాడి కే పళనిసామిని పునరుద్ధరించిన మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు గురువారం ధ్రువీకరించింది. ఏఐఏడీఎంకే జనరల్ కౌన్సిల్ ఎలాంటి తీర్మానాలను ఆమోదించకుండా నిషేధిస్తూ 2022 జూన్ 23 నాటి మద్రాస్ హైకోర్టు ఉత్తర్వుపై స్టే విధిస్తూ గత ఏడాది జూలై 6వ కోర్టు తన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. హోదాను కొనసాగించాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేస్తూ మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ సెప్టెంబర్ 2న ఇచ్చిన ఉత్తర్వులపై ఓపీఎస్ అని పిలువబడే ఓ పన్నీర్ సెల్వం దాఖలు చేసిన పిటిషన్లను న్యాయమూర్తులు జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ హృషికేశ్ రాయ్‌లతో కూడిన డివిజన్ బెంచ్ కొట్టివేసింది. జూలై 11న పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఈపీఎస్ ఎన్నిక కావడానికి ముందు ఏఐఏడీఎంకే నాయకత్వానికి సంబంధించిన బాధ్యతలు ఈపీఎస్ చేపట్టడంతో పన్నీర్‌సెల్వం బహిష్కరణకు గురయ్యారు. జూలై 11న జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశం ఏఐఏడీఎంకే. ఓపీఎసను ద్వంద్వ నాయకత్వ నమూనాను ముగించింది. 'పార్టీ వ్యతిరేక' కార్యకలాపాల కారణంగా పార్టీ నుంచి బహిష్కరించారు. అయితే ఈపీఎసన పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి జె జయలలిత మరణించినప్పటి నుంచి ఏఐఏడీఎంకేలో ఓపీఎస్ సమన్వయకర్తగా, ఈపీఎస్ జాయింట్ కోఆర్డినేటర్‌గా ద్వంద్వ నాయకత్వ వ్యవస్థను కలిగి ఉంది. సింగిల్ జడ్జి ఉత్తర్వులు కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు, తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా పళనిస్వామిని తిరిగి నియమించింది. సింగిల్ బెంచ్ ఆర్డర్‌ను పునరుద్ధరించాలని ఓపీఎస్ తరపు న్యాయవాదులు వాదించగా, సాధారణ కౌన్సిల్ సమావేశాలకు ఓపీఎస్, ఈపీఎస్‌ల ఉమ్మడి సమ్మతి తప్పనిసరని పార్టీ బై-లాస్ ప్రకారమే ఆమోదించామని, ఈపీఎస్ తరపు న్యాయవాదులు వాదించారు. సాధారణ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న రాజకీయ పార్టీ అంతర్గత నిర్ణయాలపై కోర్టు జోక్యం చేసుకోదు. ఏఐఏడీఎంకే నాయకత్వ వివాదానికి సంబంధించిన పలు పిటిషన్లపై జనవరి 11న సుప్రీం కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది.

## లంచం కేసులో ఆప్ ఎమ్మెల్యే అరెస్టు

లంచంకేసులో గురువారం ఉదయం పంజాబ్‌కు చెందిన ఆప్ ఎమ్మెల్యే అరస్ట య్యారు. పంజాబ్‌లోని బటిండా రూరల్ ఎమ్మెల్యే అమిత్ రట్టన్‌ను హర్యానాలోని కర్నాల్ సమీపంలో విజిలెన్స్ బ్యూరో అదుపులోకి తీసుకుంది. దీనిపై విజిలెన్స్ బ్యూరో నుంచి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. ఆయనపై ఘుద్ద గ్రామ సర్పంచ్ భర్త ఫిర్యాదు చేశారు. ఆరోపణలపై ఎమ్మెల్యే సహాయకుడిని మాత్రమే అరెస్టు చేసి ఎమ్మెల్యేను రక్షించేయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ అరెస్టు జరిగింది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా సభలో ఈ అంశంపై ప్రతిపక్ష పార్టీల నిరసనకు కూడా ప్రభుత్వం భయపడింది. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ప్రజలను మోసం చేశారన్న ఆరోపణలపై శిరోమణి అకాలీదళ్ నుంచి బహిష్కరణకు గురైన రత్తన్‌కు వివాదాలు కొత్తేమీ కాదు.

## ఆరుగురు గ్యాంగ్‌స్టర్లను అరెస్టు చేసిన ఎన్ఐఏ

క్రిమినల్ గ్యాంగ్‌లు, టెర్రర్ గ్రూపులు, డ్రగ్స్ మాఫియాకు సంబంధించిన టెర్రరిస్టు సన్నిహితుడు సహా ఆరుగురిని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) అరెస్టు చేసినట్లు అధికారిక ప్రతినిధి గురువారం తెలిపారు. ఎన్ఐఏ మంగళవారం నాడు ఎనిమిది రాష్ట్రాల్లోని 76 చోట్ల దాడులు జరిపిన తర్వాత ఈ అరెస్టులు జరిగాయి. అరెస్టయిన వారిలో కెనడాకు చెందిన అర్ష్‌దీప్ సింగ్ అలియాస్ అర్ష్ దాలా సన్నిహితుడు లక్కీ ఖోఖర్ అలియాస్ డెనిస్ ఉన్నారు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లో జరిపిన దాడులలో అరెస్టయిన ఇతరుల్లో గ్యాంగ్‌స్టర్లు లారెన్స్ బిష్ణోయ్, జగ్గు భగవాన్‌పురియా, గోల్డీ బ్రార్‌ల సహచరులు ఉన్నారు.

## విమానం నుంచి దింపినందుకు కాంగ్రెస్ నేతల ధర్నా

పార్టీ ప్లీనరీ సమావేశానికి హాజరయ్యేందుకు వెళుతున్న రాయ్‌పూర్ కాంగ్రెస్ నేత పవన్ ఖేరాను విమానం నుంచి దింపారని కాంగ్రెస్ గురువారం ఆరోపించింది. ఖేరాను దించేసిన తర్వాత పలువురు పార్టీ నేతలు విమానం దిగి టార్మాక్‌పై ధర్నాకు దిగారు. ఢిల్లీ డొమెస్టిక్ ఎయిర్‌పోర్ట్‌లోని టెర్మినల్‌లో డ్రామా పెరగడంతో, ఖేరా బ్యాగ్‌లతో గందరగోళం ఉందని విమాన సిబ్బంది కాంగ్రెస్ నేతలకు చెప్పారు. పోలీసులు వెళ్తున్నారని, కారణాన్ని ఆయనకు వివరిస్తామని వారు చెప్పారు. తారురోడ్డుపై పలువురు కాంగ్రెస్ నేతలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## భారత్ - చైనా చర్చలు, భూభాగంపై మౌనం



భారత్-చైనా బుధవారం బీజింగ్‌లో వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ , కోఆర్డినేషన్ ఆన్ బోర్డర్ అఫైర్స్ (డబ్ల్యూఎం సీసీ) 26వ సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ఇరుపక్షాలు వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి పరిస్థితిని సమీక్షించాయి. తూర్పులోని మిగిలిన ప్రాంతాల నుంచి విడదీయడానికి ప్రతిపాదనలపై చర్చించాయి. జూలై 2019లో జరిగిన 14వ సమావేశం తర్వాత వ్యక్తిగతంగా జరుగుతున్న మొదటి డబ్ల్యుఎంసీసీ సమావేశం ఇదేనని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే, మే 2020లో తూర్పు లడఖ్‌లో చైనా చొరబాట్లకు ముందు యథాతథ స్థితిని పునరుద్ధరించడంపై ఈ ప్రకటన మౌనంగా ఉంది. యథాతథ స్థితి పునరుద్ధరణపై భారతదేశం కొనసాగించిన మౌనాన్ని సైనిక అనుభవజ్ఞులు నెలల తరబడి ప్రశ్నించారు. చైనీయులతో విడదీసే ప్రక్రియలో భాగంగా భారతదేశం క్లెయిమ్ చేసిన లైన్లలో సైనికరహిత "బఫర్ జోన్‌ల" ఏర్పాటుకు అంగీకరించడం ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వం మరింత భూభాగాన్ని వదులుకుందని వారు ఆరోపించారు. బుధవారం జరిగిన సమావేశంలో భారత ప్రతినిధి బృందానికి తూర్పు ఆసియా జాయింట్ సెక్రటరీ నాయకత్వం వహించగా, చైనా బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సరిహద్దు, సముద్ర వ్యవహారాల విభాగం డైరెక్టర్ జనరల్ నాయకత్వం వహించారు. 18వ రౌండ్ సైనిక చర్చలను ముందస్తు తేదీలో నిర్వహించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయని ప్రకటన పేర్కొంది. గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన 17వ రౌండ్ సైనిక చర్చల సందర్భంగా, చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ, దేప్సాంగ్ ప్లెయిన్స్ నుంచి అసమ్మతి కోసం చర్చల్లో భాగంగా, భారతదేశం క్లెయిమ్ చేసిన లైన్లలో 10-15 కిమీల బఫర్ జోన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. భద్రతా స్థాపనలోని వర్గాలు అన్నారు. పిఎల్ఎ డిమాండ్‌ను భారత్ తిరస్కరించిందని ఆ వర్గాలు తెలిపాయి. గాల్వాన్ లోయ, పాంగోంగ్ లేక్, హాట్ స్ప్రింగ్స్ మరియు గోగ్రా నుంచి చైనీస్ దళాలు ఇప్పటివరకు పాక్షికంగా వైదొలిగాయి - భారతీయ సైనికులు కూడా బఫర్ జోన్‌లను సృష్టించడానికి సమాన దూరంతో వెనక్కి తగ్గారు.

## కేజ్రీవాల్ పీఏను ప్రశ్నించిన ఈడీ




ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో అక్రమాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గురువారం ప్రశ్నించినట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ ఎదుట కుమార్‌ను నిలబీశారు. ఇన్వెస్టిగేటర్లు మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల ప్రకారం అతని వాంగ్మూలాన్ని నమోదు చేశారని వారు తెలిపారు.

ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, బిభవ్ కుమార్ సహా కనీసం 36 మంది నిందితులు వేల కోట్ల విలువైన "కిక్‌బ్యాక్" సాక్ష్యాలను దాచడానికి 170 ఫోన్లను ధ్వంసం లేదా ఉపయోగించారని కోర్టు ముందు చేసిన ఆరోపణలకు సంబంధించినది అతడిని ఈడీ ప్రశ్నించింది. ఇప్పటి వరకు, ఈ కేసులో రెండు ఛార్జ్ షీట్లు లేదా ప్రాసిక్యూషన్ ఫిర్యాదులను దాఖలు చేసింది. మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేసింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో దిగేందుకు సన్నద్ధమవుతున్నాను. రిపబ్లికన్ పార్టీ తరపున అభ్యర్థిత్వాన్ని దక్కించుకునేందుకు ప్రాథమిక ఎన్నికల్లో పోటీ చేస్తాను. తనకు పార్టీ మద్దతు వుంటుందని భావిస్తున్నాను.

– భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి

# ఇజ్రాయెల్ ఆకస్మిక దాడి

## 11మంది పాలస్తీనియన్ల మృతి

జెరూసలెం: ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో బుధవారం జరిగిన ఇజ్రాయెల్ సైనిక దాడిలో కనీసం 11 మంది పాలస్తీనియన్లు మరణించారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పోరాటంలో ఇజ్రాయెల్ దళాలు 100 మందికి పైగా గాయపడ్డారని తెలిపింది. ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వేరే మృతుల సంఖ్యను ప్రకటించింది. ఇజ్రాయెల్‌కు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొంది. బుధవారం నాటి ఆపరేషన్ లయన్స్ డెన్ అని వ్యవహరించే పాలస్తీనా మిలిటెంట్ గ్రూపును లక్ష్యంగా చేసుకున్నట్లు ఇజ్రాయెల్ మిలటరీ ట్విట్టర్ ద్వారా తెలిపింది. ఇది ఇటీవల వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెళ్లపై కాల్పులు జరిపి మరింత హింసకు ప్లాన్ చేస్తోందని పేర్కొంది. ఈ దాడిలో ఉగ్రవాదులు హతమైనట్లు పాలస్తీనా అధికారులు అంగీకరించారు. అయితే మృతుల్లో 16 ఏళ్ల బాలుడు, 72 ఏళ్ల వ్యక్తి సహా ఇతరులు కూడా ఉన్నారని వారు చెప్పారు. పాలస్తీనియన్ గణాంకాల్లో టియర్ గ్యాస్ ఎక్స్‌పోజర్ వల్ల ఒక మరణం ఉంది. ఉత్తర వెస్ట్ బ్యాంక్‌లోని ప్రధాన నగరమైన నాబ్లస్‌లోని దట్టమైన



కస్బా ప్రాంతంలో అసాధారణమైన పగటిపూట దాడి జరిగింది. ముగ్గురు నిందితులైన మిలిటెంట్లను అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఇజ్రాయెల్ మిలటరీ తెలిపింది. వారిలో ఒకరు భవనం నుంచి పారిపోవడానికి ప్రయత్నించగా, మిగిలిన ఇద్దరు సైనికులపై కాల్పులు జరిపారని, ముగ్గురూ మరణించారని తెలిపింది. యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి నెడ్ ప్రైస్ మాట్లాడుతూ ఇజ్రాయెల్ భద్రతా సమస్యలను యుఎస్ గుర్తిస్తోందని, అయితే నాబ్లస్‌లో జరిగిన దాడిలో "పెద్ద సంఖ్యలో గాయపడినవారు, పౌర ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆందోళన చెందుతోందని" అన్నారు. బుధవారం నాటి పోరాటం గత సంవత్సరం వసంతకాలం నుంచి పెరిగిన హింసాత్మక కొత్త నమూనాలో భాగం. ఇజ్రాయెల్ సైన్యం వెస్ట్ బ్యాంక్‌లో నెలల తరబడి దాడులు, నిర్బంధాలు ప్రారంభించింది. ఇజ్రాయెల్‌లో పాలస్తీనా దాడులకు ప్రతిస్పందనగా ఇది ప్రారంభమైందని పేర్కొంది. ఆ దాడులు మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకున్నాయని చెబుతోంది. కానీ అవి చాలా మంది పౌరులను కూడా చంపేశాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు, తూర్పు జెరూసలేం, వెస్ట్ బ్యాంక్‌లో కనీసం 55 మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దళాలచే హతులయ్యారు. అసోసియేటెడ్ ప్రెస్ ప్రకారం. అది 2022లో మరణించిన 150 మందిని అధిగమించే మార్గంలో 2023ని ఉంచుతుంది.



## అమెరికాలో మంచుతుపాను

### హైవేలు మూసివేత, విమానాలు రద్దు

కాలిఫోర్నియా: ఇప్పుడిప్పుడే మంచు బాంబు నుంచి కోలుకుంటున్న అమెరికాను మరోసారి హిమపాతం చుట్టుముట్టింది. దాంతో హైవేలను మూసివేశారు. వేలాదిగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. కాలిఫోర్నియాలో మొదటిసారిగా మంచుతుపాను హెచ్చరిక జారీచేశారు. మిడ్‌వెస్ట్, మిడ్ అట్లాంటికన్, ఆగ్నేయ ప్రాంతాల్లోని నగరాల్లో రికార్డు సాకిథయిలో ఉషో&ణగ్రతలు తగ్గిపోయాయి. అనేక ప్రాంతాల్లో పాఠశాలలు, ఆఫీసులు మూతపడ్డాయి. మిన్నెసోటా శాసనసభ కూడా మూతపడింది. అరిజోనా నుంచి వ్యోమింగ్ వరకు అంతర్రాష్ట్ర రహదారులు మూసివేశారు. ఎక్కడి వాహనదాలు అక్కడే నిలిచిపోవడంతో వాటిల్లో చిక్కుకుపోయిన వారి వేదన వర్ణనాతీతం. సుమారు 1600 కంటే ఎక్కువ విమానాలు రద్దుకావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఐదువేల విమానాలు ఆలస్యంగా నడిచాయి. వాహనాల్లో చిక్కుకుపోయినవారిని బయటకు తీసుకువచ్చేందుకు చేసిన యత్నాలకు వాతావరణం అనుకూలించలేదు.

## ఉగ్రవాద వార్తలపై ఉక్కుపాదం

### పాక్‌లో మీడియాపై ఆంక్షలు



ఇస్లామాబాద్: దేశంలో పెచ్చుమీరిన ఉగ్రవాదాన్ని తుదముట్టించటం ప్రభుత్వం బాధ్యత. నిత్యం ఉగ్రదాడులతో ఊపిరాడకుండా సతమతమవుతున్న పాకిస్థాన్ ఆ ఉగ్రవాదాన్ని అణచివేయడం మానుకుని ఆ ఆగ్రహాన్ని మీడియాపై చూపుతోంది. తీవ్రవాదాన్ని తుదముట్టించడానికి బదులుగా, ఉగ్రవాద దాడులను కవర్ చేయకుండా పాకిస్థాన్ మీడియాను నిషేధించింది. పదేపదే ఆదేశాలు ఉన్నప్పటికీ శాటిలైట్ టీవీ ఛానెళ్లు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రవర్తనా నియమావళి-2015 నిబంధనలను చిత్తశుద్ధితో పాటించకపోవడం ప్రభుత్వానికి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పాకిస్థాన్ ప్రభుత్వం తీవ్రవాద దాడులు గురించి ప్రసారం చేయకుండా మీడియాను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ది న్యూస్ ఇంటర్నేషనల్ వార్తాపత్రిక పేర్కొంది.

## చైనా-కజికిస్థాన్ సరిహద్దులో భూకంపం

దుషాన్‌బే: తూర్పు తజికిస్థాన్‌లో గురువారం తెల్లవారుజామున 6.8 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 5:37 గంటలకు (0037 జీఎంటీ) 20.5 కి.మీ (12.7 మైళ్లు) పరిధిలో భూకంపం సంభవించింది. యూఎస్‌జీఎస్ అంచనా ప్రకారం భూకంప ప్రాంతంలో జనావాసం స్వల్పంగా ఉంటుంది. ఆఫ్ఘనిస్థాన్, చైనా సరిహద్దులో ఉన్న సెమీ అటానమస్ తూర్పు ప్రాంతమైన గోర్నో-బదక్షన్‌లో దీని కేంద్రంగా కనిపించింది. భూకంపం సంభవించిన 20 నిమిషాల తర్వాత 5.0 తీవ్రతతో మళ్లీ భూకంపం సంభవించింది.

## చైనాలో కూలిన గని: చిక్కుకుపోయిన 53 మంది

బీజింగ్: చైనాలోని ఇన్నర్ మంగోలియా ప్రాంతంలోని బొగ్గు గని కూలిపోవడంతో రెస్క్యూ కార్యకలాపాలకు మట్టిపెళ్లలు అడ్డురావడంతో చిక్కుకుపోయిన 53 మందిని రక్షించేందుకు రక్షకబృందం తీవ్రంగా శ్రమిస్తోంవది. ఈ ప్రమాదంలో కనీసం ఇద్దరు మరణించారు. ఆరుగురు గాయపడ్డారు. మరియు 53 మంది చిక్కుకుపోయారు. బొగ్గుగని కూలిపోగానే కొండచరియలు కూడా విరిగిపడ్డాయని, గనిమొత్తం మట్టిపెళ్లలతో పూడిపోయిందని అధికారులు తెలిపారు. గనిలో చిక్కుకుపోయిన వారిని రక్షించే చర్యలు తీసుకుంటున్నామని వారు చెప్పారు. రెస్క్యూలో 238 మంది అగ్నిమాపక సిబ్బంది, 41 ఫైర్ ట్రక్కులు, ఆరు రెస్క్యూ డాగ్‌లను పంపారు. అవసరమైతే రిన్ని బృందాలను పంపేందుకు అప్రమత్తం చేశారు. జిన్‌జింగ్ కోల్ మైనింగ్ కో నిర్వహించే అల్ఫా లీగ్‌లోని ఓపెన్-పిట్ గనిలో బుధవారం కూలిపోయింది.

## ఏకకాలంలో సమస్యల పరిష్కారం.. భారత్‌తో భవిష్యత్తుపై ఆశ

భవిష్యత్తుపై భారత్ ఆశను కలిగిస్తోందని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ పేర్కొన్నారు. ప్రపంచం అనేక సంక్షోభాలు ఎదుర్కొంటున్న సమయంలోనూ పెద్ద సమస్యలను ఒకేసారి పరిష్కరించగలదనీ ఆ దేశం నిరూపించినట్లు తాజాగా తన బ్లాగ్ 'గేట్స్ నోట్స్'లో తెలిపారు. ఈ క్రమంలోనే వ్యవసాయం, వాతావరణ మార్పుల విషయంలో క్షేత్రస్థాయిలో ఆవిష్కర్తలు, నిపుణులు సాధిస్తోన్న ప్రగతిని పరిశీలించేందుకు త్వరలో భారత్‌కు వస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు.. ప్రధానమంత్రి కార్యాలయం ట్విటర్ వేదికగా బిల్‌గేట్స్ వ్యాఖ్యలను షేర్ చేసింది. సరైన ఆవిష్కరణలు, డెలివరీ మాధ్యమాలతో ప్రపంచం ఒకేసారి పెద్ద సమస్యలపై పురోగతి సాధించగలదు. అయితే, దీనికి సమయం, డబ్బు సరిపోదనే వ్యాఖ్యలు వినిపిస్తాయి. కానీ, భారత్ ఇవన్నీ తప్పు అని నిరూపించింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించనున్న ఆ దేశం.. పెద్ద సవాళ్లను ఎదుర్కోగలదని చాటుకుందన్నారు. పోలియోను నిర్మూలించింది. హెచ్ఐవీ వ్యాప్తిని కట్టడి చేసిందన్నారు.

## ఫ్లోరిడాలో కాల్పులు: ఇద్దరి మృతి

డ్యుయిష్ వెల్లే: అమెరికాలో నిరాటంకంగా చోటుచేసుకుంటున్న కాల్పుల ఘటనలకు అంతులేకుండా పోతోంది. ఈ వారంలో మూడో ఘటన ఫ్లోరిడా ప్రాంతంలో జరిగింది. సెంట్రల్ ఫ్లోరిడా టెలివిజన్ జర్నలిస్ట్, ఒక పాపను బుధవారం మధ్యాహ్నం దుండగుడు కాల్పులు జరిపి బలితీసుకున్నాడు. ఇందుకు కారకుడైన నిందితుడ కీత్ మెల్విన్ మోసెస్ (19)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరణించిన జర్నలిస్ట్ స్పెక్ట్రమ్ న్యూస్ 13లో పనిచేస్తాడు. ఈ కాల్పుల్లో జర్నలిస్ట్, మరో తొమ్మిదేళ్ల బాలిక మరణించగా మరో పాప, ఆ పాప తల్లి గాయడ్డారు. వారిన ఆసుపత్రికి తరలించారు. వారిద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

# సాంకేతికం





వాట్సప్ త్వరలో 'బ్లాక్' షార్ట్‌కట్ ఫీచర్‌ను ప్రవేశపెట్టనుంది. దీని ద్వారా నోటిఫికేషన్స్‌లోంచే అవతలివారిని బ్లాక్ చేయొచ్చు. అయితే అందరినీ బ్లాక్ చేయటానికి కుదరదు.

# బీఈసీ స్కామ్‌తో అలర్ట్

## ఆన్‌లైన్ నేరగాళ్ల నయా మోసం

బీఈసీని ఈమెయిల్ అకౌంట్ కాంప్రమైజ్ (ఈఏసీ) అనీ అంటారు. వ్యాపారాల్లో వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఈమెయిళ్ల మీద ఎక్కువగా ఆధారపడుతుంటాం కదా. దీన్ని ఆసరా చేసుకునే ఈ మోసానికి తెగబడతారు. నేరగాళ్లు మనకు తెలిసిన వ్యక్తులు, సంస్థలు పంపిన మెయిళ్లు అనే భ్రమ కల్పించటం దీనిలోని కీలకాంశం. ముందుగా కంపెనీ గురించి, ఉద్యోగుల గురించి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న సమాచారాన్ని సేకరిస్తారు. తమది విశ్వసనీయమైన కంపెనీ అనే భావన కలిగించేలా ఈమెయిళ్లను పంపిస్తారు. ఫోన్ కూడా చేయొచ్చు. ఉద్యోగుల సహజ మానవ స్వభావాన్ని గుర్తించి, దాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవటానికీ ప్రయత్నిస్తారు. నచ్చజెప్పటానికి, నమ్మకం కలిగించటానికి అదేపనిగా ప్రయత్నిస్తారు. రహస్య సమాచారాన్ని వెల్లడించేలా బోల్తా కొట్టిస్తారు కూడా. దీన్ని కంపెనీ ఖాతాలను, క్యాలెండర్లను యాక్సెస్ చేయటానికి వాడుకుంటారు. ఈమెయిళ్ల ద్వారా కంపెనీ నెట్‌వర్క్‌లోకి మాల్వేర్‌నూ జొప్పిస్తారు. దీని ద్వారా బిల్లింగ్, ఇన్‌వాయిస్‌లకు సంబంధించిన అధికారిక ఈమెయిళ్లను సంగ్రహిస్తారు. వీటి ఆధారంగా డబ్బు పంపాలని అకౌంటెంట్లు లేదా ఆర్థిక వ్యవహారాలను చూసేవారికి రిక్వెస్ట్‌లు పంపుతారు. తమ మెయిళ్లు విశ్వసనీయమైనవే అనిపించేంతరకు రోజులు, వారాల పాటు ప్రాధేయ పడుతుంటారు. నమ్మిన తర్వాత తమ సూచనల మేరకు డబ్బును పంపించాలని కోరతారు. డబ్బు పంపగానే అది నేరగాళ్ల బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. అంతటితోనే ఆగిపోరు.. మరింత ఎక్కువ డబ్బు పంపేలా నేరగాళ్లు అస్తమానం ప్రాధేయ పడుతుంటారు కూడా.



టెక్ న్యూస్




### 2000 మందిని తొలగించనున్న మెకిన్సీ

ఆర్థిక మాంద్యం భయాలు వెంటాడుతుండటంతో టెక్ దిగ్గజాలతో పాటు పలు కంపెనీలు పెద్దసంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి. మాస్ లేఆఫ్స్ ట్రెండ్‌ను కొనసాగిస్తూ టెకీల్లో గుబులు రేపుతున్నాయి. తాజాగా గ్లోబల్ కన్సల్టింగ్ దిగ్గజం మెకిన్సీ ఏకంగా 2000 మంది ఉద్యోగులను తొలగించేందుకు సన్నాహాలు చేపట్టిందని బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. రానున్న రెండు వారాల్లో లేఆఫ్స్‌పై కంపెనీ అధికారిక ప్రకటన చేస్తుందని భావిస్తున్నారు. ఇక ఆర్థిక మందగమనంతో అమెరికాలోని పలు దిగ్గజ కంపెనీలు ఇటీవల లేఆఫ్స్‌ను చేపట్టాయి. ఇక ట్విట్టర్, మెటా, అమెజాన్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలతో పాటు గోల్డ్‌మన్ సాక్స్, మోర్గాన్ స్టాన్లీ వంటి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, ఆడిటింగ్ కంపెనీలు సైతం ఇటీవల పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి.

## గాడ్జెట్స్



**వివో ఎక్స్ 90 సిరీస్ :** ఎక్స్ 90, ఎక్స్ 90 ప్రో, ఎక్స్ 90 ప్రో+ పేరుతో మూడు వేరియంట్లలో ఈ ఫోన్‌ను తీసుకొస్తుంది. ఇందులో స్నాప్‌డ్రాగన్ 8 జనరేషన్ 2 , మీడియాటెక్ డైమెన్సిటీ 9200 ప్రాసెసర్లను ఉపయోగిస్తున్నారు.



**టెక్నో ఫాంటమ్ ఎక్స్2 :** జనవరి 2న ఈ ఫోన్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేయనున్నారు. 120 హెర్జ్ రిఫ్రెష్ రేట్‌తో 6.8 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే ఇస్తున్నారు. మీడియాటెక్ డైమెన్సిటీ 9000 ప్రాసెసర్ ఉపయోగించారు. 45 వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,160 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది.

**వన్‌ప్లస్ 11 :** ప్రపంచవ్యాప్తంగా వన్‌ప్లస్ 11 ఫోన్‌ను జనవరి 4న విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 7న భారత మార్కెట్లోకి తీసుకురానున్నారు. ఈ ఫోన్‌లో స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 2 ప్రాసెసర్‌ను ఉపయోగించారు.



**రియల్‌మీ జీటీ** నియో 5 రెండు వేరియంట్లలో రియల్‌మీ జీటీ నియో 5 ఫోన్‌ను విడుదలకానుంది. రియల్‌మీ జీటీ నియో 5, జీటీ నియో 5 ప్రో. ఈ ఫోన్లో స్నాప్‌డ్రాగన్ 8ం జెన్ 1 ప్రాసెసర్ ఉపయోగించారు. రియల్‌మీ జీటీ నియో 5 మోడల్‌లో 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 150 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.





**రియల్‌మీ 10 సిరీస్ :** ఈ ఫోన్‌లో మీడియాటెక్ హీలియో జీ99 ప్రాసెసర్‌ను ఉపయోగించారు. మిడ్-రేంజ్ సెగ్మెంట్‌లో విడుదల చేయనున్నారు. 4 జీబీ/64 జీబీ, 128 జీబీ, 8 జీబీ / 256 జీబీ వేరియంట్లలో లభించనుంది.



**శాంసంగ్ గెలాక్సీ ఎస్23 సిరీస్ :** శాంసంగ్ కంపెనీ ఎస్ సిరీస్‌లో కొత్త ఫ్లాగ్‌షిప్ ఫోన్‌ను మూడు వేరియంట్లలో తీసుకొస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23, ఎస్23 ప్లస్, ఎస్23 అల్ట్రా. ఫిబ్రవరి ఒకటో తేదీన ఈ ఫోన్ భారత మార్కెట్లోకి విడుదలకానుంది. ఈ ఫోన్లలో స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 2 ప్రాసెసర్ ఉపయోగించారు.

# చిత్రం

చైతన్యరథం

https://www.telugudesam.org/



"తారక్, నేను బెస్ట్ ఫ్రెండ్స్. నేను తండ్రిని కాబోతున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించే ముందే తొలుత తారక్‌కి ఫోన్ చేసి నా ఆనందాన్ని పంచుకున్నాను. మెగా కుటుంబంలోకి మరో వ్యక్తి రాబోతున్నందుకు అమ్మ, నాన్న కూడా సంతోషంగా ఉన్నారు" - రామ్ చరణ్



2

'కాంతార' చిత్రం గత ఏడాది సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 'కాంతార' 2లో రజనీకాంత్ నటించనున్నట్టు వార్తలొస్తున్నాయి.



## 'నా పెళ్లి ఎలా జరిగిందో అది రాసినవారే చెప్పాలి'

తన పెళ్లిపై వస్తోన్న వదంతులపై నటి రకుల్‌ప్రీత్ పలుమార్లు స్పందించింది. ఆమెకు తాజాగా అదే ప్రశ్న ఎదురవ్వడంతో కౌంటర్ ఇచ్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్‌ప్రీత్‌ను 'మీకు సంబంధించిన వార్తలను మీరు గూగుల్ చేస్తారా?' అని అడగ్గా.. ఆమె "ప్రతివారం నా గురించి కొత్తగా ఆర్టికల్స్ రాస్తూనే ఉంటారు. గూగుల్ అలర్ట్స్ ద్వారా నాకు అవి చేరతాయి తప్ప నా అంతట నేను వాటి గురించి వెతకను. నా పెళ్లంటూ వచ్చే వార్తలనూ అలాగే చూస్తుంటా. గతేడాది నవంబరులో నా పెళ్లి అయినట్టు కొందరు రాశారు. అది ఎలా జరిగిందో వారినే అడగాలనుకుంటున్నా. ఏ పదార్థంలో ఎన్ని క్యాలరీలు ఉన్నాయి? తదితర వాటి గురించి. హెల్త్ టిప్స్‌ను మాత్రమే నేను గూగుల్ చేస్తుంటా" అని రకుల్ చెప్పారు.





## అమెరికన్ టీవీ షోలో పాల్గొన్న తొలి తెలుగు నటుడిగా రామ్‌చరణ్

'ఆర్‌ఆర్‌ఆర్'తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. అమెరికాలో ప్రతిష్ఠాత్మకంగా భావించే గుడ్ మార్నింగ్ అమెరికా షోలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తొలి తెలుగు నటుడు రామ్‌చరణే కావడం విశేషం. హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొనేందుకు న్యూయార్క్‌కు వెళ్లిన ఆయన తాజాగా ఈ కార్యక్రమంలో పాల్గొని 'ఆర్‌ఆర్‌ఆర్'పై ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. ముఖ్యంగా 'నాటు నాటు' పాటకు ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన గుర్తింపు భారతీయ సినిమాకు దక్కిన గౌరవం అనుకుంటున్నా. అని వివరించారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.



## ఇండియాతో వన్డే సిరీస్.. ఆసీస్ జట్టులోకి మ్యాక్స్‌వెల్, మార్ష్

ఇండియాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. 16 మంది సభ్యులు ఉన్న జట్టును వెల్లడించారు. పేస్ బౌలర్ రయి రిచర్డ్‌సన్‌తో పాటు గ్లెన్ మ్యాక్స్‌వెల్, మిచెల్ మార్ష్‌లు తిరగి జట్టులో చేరనున్నారు. వన్డే జట్టుకు కెప్టెన్‌గా ప్యాట్ కమ్మిన్స్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. వార్నర్, స్మిత్, లబుషేన్ కూడా జట్టుకు అందుబాటులో ఉండనున్నారు. చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిల్.. ఆస్ట్రేలియా వన్డే జట్టు వివరాలను వెల్లడించారు. ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ నేపథ్యంలో తమ జట్టుకు మంచి ప్రాక్టీస్ అవుతుందని అన్నారు.

### నేటి మ్యాచ్‌లు

ఇంగ్లాండ్ ఉమెన్ x సౌతాఫ్రికా ఉమెన్
(సా.6.30 నుంచి)

## సన్‌రైజర్స్ కెప్టెన్‌గా మార్‌క్రమ్ మరోసారి విదేశీ ఆటగాడికే పగ్గాలు

ఐపీఎల్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కొత్త కెప్టెన్ వచ్చేశాడు. ఆ జట్టు పగ్గాలను దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ ఏడెన్ మార్‌క్రమ్ కు అప్పగించారు. ఈ విషయాన్ని సన్‌రైజర్స్ జట్టు గురువారం ట్విటర్ వేదికగా ప్రకటించింది. సన్‌రైజర్స్ జట్టుకు విదేశీ ఆటగాళ్లు నాయకత్వం వహించడం కొత్తేం కాదు. గతంలో కొన్నేళ్ల పాటు డేవిడ్ వార్నర్, ఆపై కేన్ విలియమ్సన్ నడిపించారు. మధ్యలో కొన్ని సార్లు భువనేశ్వర్ కుమార్‌కు కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించినా అది తాత్కాలికమే. అయితే ఇప్పుడు వార్నర్, విలియమ్సన్ ఇద్దరూ జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. వార్నర్ గత సీజన్లోనే సన్‌రైజర్స్‌ను వీడగా.. ఈ సీజన్‌కు ముందు విలియమ్సన్‌ను సన్‌రైజర్స్ విడిచిపెట్టింది. దీంతో జట్టు కెప్టెన్ ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో మార్‌క్రమ్ లేదా టీమ్‌ఇండియా ఓపెనర్ మయాంక్ అగర్వాల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగిస్తారని జోరుగా ప్రచారం జరిగింది. చివరకు సన్‌రైజర్స్ యాజమాన్యం మార్‌క్రమ్‌కు అవకాశమిచ్చింది. సన్‌రైజర్స్ యాజమాన్యానికి చెందిన అనుబంధ ఫ్రాంఛైజీ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టుకు కూడా మార్‌క్రమ్ సారథ్యం వహించాడు. ఇటీవల జరిగిన ఎస్‌ఏ20 (దక్షిణాఫ్రికా టీ20 ఫ్రాంఛైజీ క్రికెట్ టోర్నీ) టోర్నీలో మారక్రమ్ జట్టు విజేతగా నిలిచింది. దీంతో హైదరాబాద్ పగ్గాలను కూడా అతడికే అందించారు.



తెలంగాణ

చైతన్యరథం

# ప్రీతి నాయక్‌ది ఆత్మహత్యాయత్నం కాదు.. హత్యాయత్నమే

- టిడిపి జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న -





- బాధిత కుటుంబానికి పరామర్శ
- హత్యాయత్నం కేసు నమోదు చేసే వరకు టిడిపి పోరాటం
- బాధితులకు అండగా టిడిపి

వరంగల్ కెఎంసి కళాశాలలో ప్రీతి నాయక్ అనే గిరిజన విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దానిపై టిటిడిపి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న గురువారం బాధిత విద్యార్థి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. హైదరాబాద్ లోని నిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిజన విద్యార్థిని ప్రొఫెసర్ జ్యోత్స తో పాటు పలువురు టిడిపి నాయకులు పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జ్యోత్స్న మాట్లాడుతూ ప్రీతి నాయక్ ది ఆత్మహత్యాయత్నం కాదని, హత్యాయత్నమే నని ఆరోపించారు. ఈ దుర్ఘటనను కళాశాల యాజమాన్యం ఆత్మహత్యాయత్నం గా చిత్రీకరిస్తున్నదన్నారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. హత్యాయత్నం కేసు నమోదు చేసి శిక్షించే వరకూ బాధితులకు అండగా వుంది తెలుగుదేశం పార్టీ పోరాడుతుందని ఆమె వెల్లడించారు. బాధితులను పరామర్శించిన వారిలో ప్రొఫెసర్ జ్యోత్స్న తో పాటు పార్టీ నాయకులు అనూప్, జ్ఞానసుధ తదితరులు వున్నారు.



# అర్ధరాత్రి ఇళ్ళు కూల్చివేత

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎర్రమంజిల్, నిమ్స్ ఆస్పత్రి వెనుక భాగంలో గత అర్ధరాత్రి జిహెచ్ఎంసి అధికారులు చెప్పా పెట్టకుండా వచ్చి అభాగ్యులైన స్థానిక బాధితులకు కనీస సమాచారం చెప్పకుండా వచ్చి, వారి ఇల్లు కూలగొట్టడం జరిగింది. ఇల్లు కూలగొడుతున్న సమయంలో బాధితులు కనీసం ఇంట్లోనే సామాన్లు కూడా బయటకు తెచ్చుకోలేని పరిస్థితుల్లో దారుణంగా ఇల్లు కూలగొట్టడం జరిగింది ఎందుకు ఏమని ప్రశ్నిస్తే ఈ స్థలాన్ని ఎల్ & టి అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుంది అనేసి చెప్పడం జరిగింది అర్ధరాత్రి కూలగొట్టిన ఇళ్లను తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, ఖైరతాబాద్ నియోజకవర్గ మహిళా నాయకురాలు షకీలా రెడ్డి, తెలుగు మహిళ విభాగం నాయకులు సూర్యదేవర లత, రాష్ట్ర లీగల్ సెల్ నాయకురాలు లీల పద్మ తదితరులు సందర్శించి స్థానికులను ధైర్యం చెప్పి తక్షణమే జిహెచ్ఎంసి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రాభివృద్ధి కోసం 'కన్నా' స్ఫూర్తితో కలసిరండి

(మొదటిపేజి తరువాయి)

వున్నానని చంద్రబాబు చెప్పారు. కొంతమంది సిఎం లు అవినీతికి పాల్పడ్డారు, మరికొంతమంది అసమర్థులయి వున్నారు. అయితే జగన్ తరహాలో రాష్ట్రాన్ని నాశనం చేసిన ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. జగన్ ది క్రూర మనస్తత్వం అని విమర్శించారు. ప్రజావేదికలో కలెక్టర్ల సమావేశం పెట్టి వెంటనే దానిని కూల్చమని ఆదేశాలిచ్చారన్నారు. ప్రజావేదిక నా సొంత ఆస్తి కాదు, ప్రజాధనం అని చెప్పారు. ప్రజాధనం పట్ల జగన్‌కు ఎంత లెక్కలేనితనమో చెప్పటానికి ప్రజావేదిక ధ్వంసమే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలు అన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. పరిపాలన అంటే అడ్మినిస్ట్రేషన్ మాత్రమే కాదు, సంక్షేమం కూడా అని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. రైతుల ధాన్యం కొనుగోలుకోసం ఒక వ్యవస్థను తీసుకువస్తే, ఆర్బీకేలు అని ఏర్పాటు చేసి దానినీ నాశనం చేశాడన్నారు.

**ఆర్థిక ఉగ్రవాది**

జగన్ ఒక ఆర్థిక ఉగ్రవాది. మేడమీద కత్తిపెట్టి ప్రజల ఆస్తులు రాయించుకుంటున్న వ్యక్తి అని చంద్రబాబు దుయ్యబట్టారు. రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలు పారిపోవటం, పెట్టుబడులు తరలిపోవటం, ఆస్తులు చేతులు మారటం వెనుక ప్రత్యేక కథ వున్నదని చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతం బీహార్ కూడా ఏపికంటే ఎంతో మెరుగ్గా వున్నదన్నారు. జగన్ పాలనలో రాష్ట్రప్రజలంతా పేదలవుతుంటే, జగన్ మాత్రం ధనవంతుడు అవుతూనే వున్నాడని చెప్పారు. నాణ్యతలేని మద్యం విక్రయాలతో ప్రజల జీవితాలు నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిఎస్టీ సగటులో ఒడిసాకంటే ఏపీ వెనుకబడివున్నదన్నారు. రాష్ట్రంలో గంజాయి వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకసారి గంజాయికి అలవాటు పడినవారిని దానిలోనుంచి బయటకు తేవటం కష్టమన్నారు. రాష్ట్రంలో భూముల ధరలు పడిపోయాయి, ఆస్తుల విలువలు తగ్గిపోయాయి అని చెప్పారు. గతంలో మీడియా గట్టిగా వుండేదని, కానీ ఇప్పుడు భయంతో రాయలేని పరిస్తితి వున్నదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్తితి దారుణంగా వున్నదని చెప్పారు. తన సభలకు అడ్డంకులు సృష్టిస్తున్నారని చెప్పారు. రాజకీయ నాయకులకే అడ్డంకులు సృష్టిస్తుంటే, సామాన్యుల ప్రజల పరిస్తితి ఏవిధంగా వుంటుందో ఆలోచించాలని కోరారు. పవన్ కళ్యాణ్ ను సైతం ఇదేవిధంగా ఇబ్బందుల పాలుచేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ మీటింగ్ కు స్థలం ఇచ్చారనే కక్షతో ఇప్పటంలో ఇల్లు కూల్చివేశారని చెప్పారు.

**వివేకా హత్యపై సినిమా తీయవచ్చు**

వివేకానందరెడ్డి హత్య ఉదంతంపై ఒక సినిమా తీయవచ్చు అని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రమంతా ఇప్పుడు హూ కిల్డ్ బాబాయి అనే చర్చ జరుగుతున్నదన్నారు. అబ్బాయి కిల్డ్ బాబాయి అని అంతా చెప్పుకుంటున్నారన్నారు. వివేకా హత్యకేసు నిందితులు అవినాష్ రెడ్డి ఇంట్లోనే వున్నారని, చంపిన తర్వాత కూడా అక్కడకే వెళ్లారని చెప్పారు. నారాసుర రక్తచరిత్ర అని తనపై ప్రచారం చేశారని, ప్రజలు కూడా కొంతవరకు నమ్మి జగన్ కు ఓట్లు వేశారని చెప్పారు. షర్మిలకు ఎంపీ సీటు ఇవ్వాలి అంటున్నాడని కక్షగట్టి అడ్డుతొలగించారని చెప్పారు. గూగుల్ టేక్ ఔట్ ద్వారా నిందితుల గుట్టు రట్టయిందని ఆయన వివరించారు. రాష్ట్రంలో పరిస్థితులు కేవలం చంద్రబాబు లేదా కన్నాకు సంబంధించిన సమస్య కాదు, రాష్ట్రం గురించి అందరూ ఆలోచించాలి అన్నారు. రాష్ట్రంలో ఐపీసీ యాక్ట్ లేదు, వైసీపీ యాక్ట్ వుంది అని చెప్పారు. తప్పులు చేసి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దు అని పోలీసులను కోరారు. జగన్ ను నమ్మితే జైలుకు పోవటం ఖాయమని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.

# రాక్షసుడైన జగన్‌ను గద్దెదింపాలి

(మొదటిపేజి తరువాయి)

తొమ్మిది లక్షల కోట్లు అప్పుచేసినా, చివరకు చెత్తపైనా పన్నులు వేస్తున్నాడని విమర్శించారు. ఆ డబ్బు అంతా జగన్ ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. అమరవతినే రాజధానిగా వుంచుతాను అని చెప్పిన జగన్, తరువాత మాటమార్చి మూడు రాజధానులు అన్నారని చెప్పారు. ఆ సమయంలో ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన ప్రాంతంలో తాను దీక్ష చేపట్టినట్టు కన్నా చెప్పారు. విశాఖ అయితే అభివృద్ధి చెందిన ప్రాంతం కాబట్టి అక్కడ దోచుకోవచ్చు అనే ఉద్దేశంతోనే జగన్ ఈ పన్నాగం పన్నాడని ఆరోపించారు. రాక్షసుడు అయిన జగన్‌ను రాష్ట్రం నుంచి పారద్రోలాల్సి వున్నదని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని, అమరావతి అభివృద్ధిని దృష్టిలో వుంచుకొనే నరేంద్ర మోడీ నాయకత్వం కలిగిన పార్టీ నుంచి తాను బయటకు వచ్చి తెలుగుదేశం పార్టీలో చేరినట్టు కన్నా వెల్లడించారు.

# టిడిపిలో కన్నా చేరిక కోలాహలం

(మొదటిపేజి తరువాయి)

గుంటూరులోని కన్నా నివాసం నుంచి భారీ ర్యాలీగా మంగళగిరిలో నున్న టిడిపి కేంద్ర కార్యలయానికి భారీ ర్యాలీగా తరలివెళ్లారు. దాదాపు 500 కు పైగా వాహనాలతో ర్యాలీ కొనసాగింది. మూడువేల మందికి పైగా అనుచరులు, అభిమానులు వారిననుసరించి టిడిపి కార్యాలయానికి తరలి వెళ్లారు. టిడిపి కేంద్ర కార్యాలయం వద్ద పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు వారందరికీ సాదర స్వాగతం పలికారు. కన్నా చేరిక సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముందుగా నిర్ణయించిన ముహూర్తానికి చంద్రబాబు, కన్నాకు పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. కన్నా వెంట వచ్చిన నాయకులందరికీ చంద్రబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కన్నా చేరిక సందర్భంగా గుంటూరు నగరంలోనూ, పార్టీ కార్యాలయానికి వెళ్లే మార్గంలో దారిపొడవునా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల వాటిని నగరపాలక సంస్థ సిబ్బంది తొలగించటంతో ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి నుంచి విపక్షంలో వున్న తెలుగుదేశం పార్టీ లోకి కన్నా స్థాయి నాయకుడు చేరటం, రాజకీయంగానూ ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నది. కన్నా వంటి సుదీర్ఘ రాజకీయ అనుభవం వున్న నాయకుడు అన్ని కోణాల నుంచి ఆలోచించాకే పార్టీ మార్పు పై నిర్ణయం తీసుకుంటారు. రాష్ట్రంలో సందిగ్ధంలో వున్న నాయకులు, వర్గాలపై కన్నా చేరిక ప్రభావం వుండగలదని అంచనా. కన్నా చేరిక సందర్భంగా టిడిపి ముఖ్య నాయకులు అందరూ కేంద్ర కార్యాలయంకు వెళ్లారు. గుంటూరు జిల్లాకు చెందిన మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గురువారం ఉదయమే కన్నా గృహానికి వెళ్లి ఆయనతో కొద్దిసేపు ఏకాంతంగా మాట్లాడారు. కన్నా చేరిక ఆయన అనుచరులు, అభిమానులతో పాటు టిడిపి శ్రేణులకు సైతం ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇప్పటివరకు వేర్వేరు పార్టీలలో కొనసాగుతున్న కన్నా అనుచరులు అందరూ ఆయా పార్టీలను వీడి త్వరలోనే టిడిపిలో చేరే అవకాశముందని భావిస్తున్నారు.